సాక్షి 24|7

సిద్దిపేట

గురువారం 31-8-2017



రేషన్ బియ్యంతో దందా

- బయట అమ్ముకుంటున్న లబ్ధిదారులు
- సేకరించి.. పాలిష్ పెట్టి మిల్లర్ల మాయ
- అధిక ధరకు మార్కెట్లో అమ్మకం
- జిల్లాలో అడ్డూఅదుపూ లేని వ్యాపారం
- అవే బియ్యం ఎఫ్‌సీఐకీ విక్రయం
- సరిహద్దులు దాటి దేశాలకూ ఎగుమతి

తెల్లబోతోంది!


సాక్షి, సిద్దిపేట:

ప్రజలకు కిలో రూపాయికే అందించే రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. గ్రామాల నుంచి సేకరించిన బియ్యం జిల్లా సరిహద్దులు దాటి ఒకవైపు మహారాష్ట్ర, మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి సూర్యాపేట మీదుగా కాకినాడ, అక్కడి నుంచి దక్షిణాసియా దేశాలకు ఎగుమతి అవుతోంది. మరికొన్ని చోట్ల రేషన్ బియ్యాన్నే రీసైక్లింగ్ చేసి సన్న బియ్యంగా మార్చి మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈ తంతంతా తెలిసినా.. మండల స్థాయి అధికారులు కళ్లు మూసుకుంటున్నారు. మరోపక్క జిల్లా టాస్క్‌ఫోర్సు, సివిల్ సప్లై అధికారుల దాడుల్లో రైస్ మిల్లుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన లారీల కొద్దీ బియ్యం పట్టుబడుతోంది.

రీ సైక్లింగ్ చేసి విక్రయాలు..

జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 2,81,769 మందికి తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో నమోదైన ప్రతీ ఒక్కరికి నెలకు రూ.1కే 6 కిలోల బియ్యం అందచేస్తారు. ఇలా నెలకు 5,600 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తారు. అయితే ఈ బియ్యం దొడ్డుగా ఉండటం, పలు చోట్ల ముక్కిపోయినవి, అన్నం ముద్దగా ఉడుకుతుండటం వంటి కారణాలతో ప్రజలు ఈ బియ్యాన్ని రూ.8 నుంచి రూ.10కి బయట విక్రయిస్తున్నారు. వీటిని గ్రామాల్లోని పలువురు రేషన్ డీలర్లు, కొన్నిచోట్ల కిరాణా షాపులు, లేదా ఇతర వ్యాపారులు

- మిగతా 6లో▶





పైకి నిగనిగ.. లోపల దగా..

రూ.3 కోట్లు వెచ్చించి నిర్మించిన హుస్నాబాద్ 50 పడకల ప్రభుత్వాస్పత్రి పైకి నిగనిగలాడుతున్నా.. ఇక్కడికి వెళ్తున్న రోగులు, బాధితులు మాత్రం దగా పడుతున్నారు. సూదిమందుకే కాదు.. దూదికీ దిక్కు లేని పరిస్థితి.. ఎంతో ప్రతిష్టాత్మకమంటూ ప్రారంభించిన మీజిల్స్, రుబెల్లా టీకాకు సంబంధించి సిరంజీ లేకపోవడం ఆస్పత్రి నిర్వహణకు అద్దం పడుతుంది. చిన్నారులకు తప్పని సరిగా వేయించాల్సిన ఐపీవీ వ్యాక్సిన్ 15 రోజులుగా అందుబాటులో లేదు. ఈ రోజైనా వస్తుందనే ఆశతో బుధవారం పసిబిడ్డలతో వచ్చిన బాలింతలు గంటల తరబడి నిరీక్షించి.. ఉసూరుమంటూ వెళ్లిపోయారు. ఆస్పత్రి స్థాయి పెరిగినా వైద్యులు, సిబ్బంది అందుకు తగ్గట్లుగా లేక నామమాత్రంగానే సేవలందుతున్నాయి. ఆస్పత్రికి అవసరమయ్యే మందులు సంగారెడ్డి నుంచి, వ్యాక్సిన్లను కరీంనగర్ నుంచి తెప్పించుకుంటూ నెట్టుకొస్తున్నారు.

– హుస్నాబాద్

వివరాలు 16లో ▶

దేశగురువొచ్చారు!



ఏళ్ల క్రితం నాటి సంప్రదాయం మళ్లీ పల్లెల్లో కనిపించింది. 'దేశగురువు' పేరుతో నాడు ఊరూరా గుర్రంపై తిరుగుతూ పల్లీయులను ఆశీర్వదించే ఆచారం ఉండేది. నేడు మారిన పరిస్థితుల్లో కనుమరుగైపోయిన 'దేశగురువు' బుధవారం ఎర్రవల్లిలో ప్రత్యక్షమయ్యారు. గుర్రంపై కూర్చుని ఇంటింటికీ వెళ్లారు. మహిళలు గుర్రం కాళ్లు కడిగి, భక్తిప్రపత్తులు చాటుకున్నారు. తమది మేడారం అనీ, 60 ఏళ్ల క్రితం తమ పూర్వీకులు పల్లెల్లో తిరిగే వారని దేశగురువు రాంరెడ్డి తెలిపారు. –జగదేవ్‌పూర్

న్యాక్ బృందం పర్యటన

- సిద్దిపేట డిగ్రీ కళాశాల తనిఖీ
- సదుపాయాల పరిశీలన



2లో

రిమ్ జిమ్ సిద్దిపేట

అందుబాటులోకి ఓపెన్ జిమ్

- రూ.3 లక్షలతో ఏర్పాటు
- రోడ్డు పక్కనే కసరత్తు చేయొచ్చు!
- నేడు ప్రారంభించనున్న మంత్రి



ఓపెన్ జిమ్ ఇదే..

సిద్దిపేటజోన్:

పట్టణం వడివడిగా కొత్తరూపు సంతరించుకుంటోంది. చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ తరహాలో ఇక్కడా ఓపెన్ జిమ్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. 'ఆరోగ్య సిద్దిపేట' లక్ష్యంగా ఇప్పటికే రూ. 10 లక్షలతో మినీ స్టేడియంలో అత్యాధునిక వసతులతో జిమ్ ఏర్పాటైన విషయం తెలిసిందే. భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

- మిగతా 6లో▶



- రూర్బన్ మిషన్ కింద అభివృద్ధికి ప్రణాళిక
- ఉమ్మడి జిల్లాలో మూడు మండలాలు ఎంపిక
- పాపన్నపేట్, నారాయణఖేడ్, గజ్వేల్‌కు అవకాశం
- మండలానికి రూ.32 కోట్ల నిధులు మంజూరు
- మూడేళ్లలో 3 విడతలుగా విడుదల

పల్లెకు పట్నం కళ

పాపన్నపేట(మెదక్):

సమస్యలతో కునారిల్లుతున్న పల్లెలు ఇక పట్టణ కళను సంతరించుకోనున్నాయి. కనీస సౌకర్యాలు కరువైన గ్రామాలకు సౌకర్యాలు కల్పించి, గ్రామీణ ప్రజలకు ఉపాధిని చూపించి ఆర్థిక ప్రగతికి పునాదులు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'రూర్బన్ మిషన్'కు రూపకల్పన చేసింది. ఇందుకు తగిన నిధులు అందజేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించబోతోంది. ఈ అరుదైన అదృష్టం ఉమ్మడి జిల్లాలోని మూడు మండలాల

- మిగతా 6లో▶

పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా హన్మారెడ్డి



చిన్నకోడూరు(సిద్దిపేట): పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా చిన్నకోడూరు మండలం బ్రహీంనగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు టి.హన్మారెడ్డి నియమితులయ్యారు. బుధవారం సిద్దిపేటలో జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అతనికి నియామకపత్రం అందజేశారు. ఈ సంబర్భంగా హన్మారెడ్డి మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై తనవంతు పోరాటం చేస్తానన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వెంకట్‌రాజం, ప్రధాన కార్యదర్శి ఉప్పల్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టరేట్ల ఎదుట 1న ధర్నా

టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్



సిద్దిపేటఅర్బన్: సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినం అని, ప్రతి సీపీఎస్ ఉద్యోగి సెప్టంబర్ 1న జిల్లా కలెక్టరేట్ల ఎదుట చేపట్టే ధర్నాలో పాల్గొనాలని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ 2004 సెప్టంబర్ 1 నుంచి సీపీఎస్ అమలవుతోందన్నారు. సెప్టంబర్ 1కి ముందే రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు కోసం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పటికీ కళ్లు తెరవకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కుక్కల దాడిలో మేకపిల్లల మృతి



కుక్కల దాడిలో మృతి చెందిన మేక పిల్లలు

గజ్వేల్‌రూరల్: కుక్కల దాడిలో మేకపిల్లలు మృతి చెందాయి. నగర పంచాయతీ పరిధి ప్రజ్ఞాపూర్ బీడీ కాలనీలో గట్టు రమేష్, కిష్టయ్య తమ 8 మేక పిల్లలను బుధవారం కొట్టంలో వదిలారు. వీధికుక్కలు దాడి చేయడంతో అవి మృతి చెందాయి.

అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి



జేసీకి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

సిద్దిపేటటౌన్: అంగన్‌వాడీ సెంటర్లలో పని చేస్తున్న టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ సమయంలో అందించే బెనిఫిట్స్‌ను పెంచాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ కోరారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి హేమలతతో కలిసి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందజేశారు. రేషన్ షాపుల ద్వారా అంగన్‌వాడీ సెంటర్లకు సరుకులు పంపిణీ చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, గ్రాట్యుటీ చట్టం ప్రకారం వర్కర్స్, హెల్పర్స్‌కు వేతనాలు చెల్లించాలని కోరారు.

'గరిక' గణపతి



హుస్నాబాద్: పట్టణంలో ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని బుధవారం గరికతో అలంకరించారు. ఈ సందర్భంగా గరిక గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

న్యాక్ బృందం పర్యటన

- సిద్దిపేట డిగ్రీ కళాశాల తనిఖీ
- సదుపాయాల పరిశీలన



సిద్దిపేటటౌన్:

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూజీసీ న్యాక్ గుర్తింపు కోసం వచ్చిన పీఆర్ టీం మొదటి రోజు తమ తనిఖీలను కొనసాగించింది. తనిఖీల్లో భాగంగా కళాశాలలో వివిధ విభాగాలను సందర్శించి రికార్డులు, బోధన, అభ్యాసన, పరిశోధన తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీ బృందానికి ఉత్తరప్రదేశ్‌లోని చౌదరి చరణ్ సింగ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్‌కే తనీజా, తమిళనాడులోని జయరామన్ అన్నపకీయం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల నాయకత్వం వహించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే న్యాక్ బృందం కళాశాలను సందర్శించడం ఇది మూడవ సారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు కళాశాలకు చేరుకున్న న్యాక్ బృందానికి ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు హరినాథశర్మ, గోపాల సుదర్శనం, హరికృష్ణ, ఏవీ శర్మ, అధ్యాపకులు హుస్సేన్, రవీందర్ రెడ్డి, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాలలో ఉన్న సౌకర్యాలపై, విద్యాప్రమాణాలపై బృందానికి వివరించారు. అనంతరం కళాశాలలోని అన్ని విభాగాలను కలియతిరిగి రికార్డులను తనిఖీ చేశారు. కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ గురించి లైబ్రేరియన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. అంతకుముందు నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశానికి సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి, సాంస్కృతిక వారధి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎంఎల్‌సీ ఫారూఖ్‌హుస్సేన్ హాజరయ్యారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి టీఆర్‌వీకేఎస్ పోరాటం



భాస్కర్‌ను కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

గజ్వేల్‌రూరల్ : విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) పోరాటం చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బండారు భాస్కర్, కోడూరి ప్రకాష్ అన్నారు. సెప్టెంబర్ 8న నిర్వహించనున్న విద్యుత్ ఉద్యోగుల ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం గజ్వేల్ నియోజకవర్గంలోని విద్యుత్ ఉద్యోగులతో పాటు నగర పంచాయతీ చైర్మన్ భాస్కర్‌ను కలిసి బల్బు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పరశురాములు, సత్యనారాయణ, బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి ఫీజు గడువు 4

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల పెద్దమ్మగడ్డ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందడానికి గడువు సెప్టెంబర్ 4తో ముగియనుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ జి.రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్‌గా పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లడం వీలు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం 9490381135, 9849292043 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాటుకు రాస్తారోకో



ముస్త్యాలలో రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు, నాయకులు

చేర్యాల(సిద్దిపేట): ముస్త్యాల మోడల్ స్కూల్ ఎదుట సిద్దిపేట–జనగామ ప్రధాన రాహదారిపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటూ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అందె అశోక్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఎదుట భారీ రాస్తారోకో నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ.. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే సిద్దిపేట–జనగామ రహదారికి ఇరుపక్కలా ముస్త్యాలలో ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ ఉండడంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విద్యార్థులు చనిపోయారని, వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల వేళలకు వీలుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఎస్సై లక్ష్మణ్‌రావు విద్యార్థులకు సర్దిచెప్పడంతో రాస్తారోకో విరమించారు. పీడీఎస్‌యూ నాయకులు పోతుగంటి కిషోర్, పరాంకుశం వెంకటేష్, గుడ్ల బాబు, ఎండీ.షబ్బీర్, చింతల రమేష్, వెంకటేష్, మౌనిక, శ్రీలత పాల్గొన్నారు.

ఐచ్ఛిక సెలవులు పాఠశాల వారీగా ఉండాలి

సిద్దిపేటటౌన్: ఐచ్ఛిక సెలవులు ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా కాకుండా పాఠశాలల వారీగా వినియోగించుకునేలా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, యాదగిరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక విద్యాసంస్థలోని విద్యార్థులు ,ఉపాధ్యాయులు కొన్ని పండగలను కలిసే జరుపుకుంటారన్నారు. 30 శాతం మించి సెలవులు మంజూరు చేయరాదనే నిబంధన వల్ల సెలవులు మంజూరు చేసే అధికారులు ఇబ్బంది పడతారని తెలిపారు. ఐచ్ఛిక సెలవులను వ్యక్తిగతంగా వాడుకోవడం సమంజసం కాదని, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సవరించాలని కోరారు.

చిన్నారుల వన భోజనాల సందడి



వన భోజనాలకు వెళ్లిన విద్యార్థులు

హుస్నాబాద్‌రూరల్: ఉమ్మడి మండలంలోని నందారం, ధర్మారం, కపూర్‌నాయక్‌తండా, తుక్కితండా, మల్‌చెర్వు తండా, రేగొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు బుధవారం వన భోజనాలకు వెళ్లారు. ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ప్రకృతి, పర్యావరణం అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపి సహపంక్తి భోజనాలు చేశారు. హెచ్‌ఎంలు తిరుపతి జాదవ్, శంకర్, మురళి, కుమార్, లస్మా, లక్ష్మిరజిత, సంపత్‌రెడ్డి, రమేశ్‌మోహన్, అనిత పాల్గొన్నారు.

• అవస్థలు



తాత్కాలికంగా నిర్మించిన రోడ్డుపై లారీ ఇరుక్కుపోవడంతో 4 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి–ర్యాకల్ రహదారిపై తుర్కాపల్లి తండా శివారులో వంతెన కూలిపోవడంతో తాత్కాలిక రహదారి నిర్మించారు. బుధవారం ఉదయం ర్యాకల్ వైపు జేసీబీని తీసుకెళ్తున్న లారీ ఈ తాత్కాలిక మట్టి రోడ్డులో ఇరుక్కుపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. – నారాయణఖేడ్

• తనిఖీలు



మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్‌ను సిద్దిపేట జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మహ్మద్ సుజాత్‌అలీ బుధవారం తనిఖీ చేశారు. బంక్‌లో మీటర్ రీడింగ్ సీల్‌తో పాటు పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ విధానంపై అప్రమత్తంగా ఉండాలని బంక్ యాజమాన్యానికి, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట టెక్నీషియన్ మహేందర్ ఉన్నారు. –మద్దూరు(హుస్నాబాద్)

• చోరీలు




కొందరు దుండగులు సీజనల్ చోరీలు షురూ చేశారు. రోడ్డు పక్కన హరితహారం మొక్కలకు ఏర్పాటుచేసిన ట్రీగార్డులను ఎత్తుకుపోయి అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా అక్కన్నపేటలో 200, అంతకపేటలో 100, మీర్జాపూర్‌లో 30 ట్రీగార్డులు వరుసగా మాయం కావడంతో అధికారులు నిఘా పెట్టారు. ట్రీగార్డుల చోరీపై బుధవారం ఏపీఓ వేణుమాధవ్ హుస్నాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. – హుస్నాబాద్‌రూరల్

చివరికి మృత్యు ఒడికి..

పొలానికి వెళ్లిన రైతు.. విధులకు వెళ్తున్న ఉద్యోగి.. కంపెనీలో పనిచేస్తూ కార్మికుడు.. కుటుంబ కలహాలతో గృహిణి.. చివరకు మృత్యు ఒడికి చేరారు. నలుగురు సంఘటనా స్థలాల్లో.. ఒకరు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగిన పలు సంఘటనల వివరాలు...

విద్యుదాఘాతంతో రైతు మృతి



మల్లయ్య మృతదేహం

హవేళిఘణాపూర్(మెదక్): విద్యుదాఘాతంతో ఓ రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు.. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన డాకి మల్లయ్య(65) మంగళవారం తన వ్యవసాయ పొలంలోని బోరుమోటార్‌ను ఆన్ చేసేందుకు వెళ్లాడు. స్టాటర్ బాక్సును తెరవడంతో కరెంట్ షాక్ తగిలింది. ఇది గమనించిన చుట్టుపక్కల రైతులు విద్యుత్తును నిలిపివేసి బాధితుడిని మెదక్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి భార్య పెంటమ్మ ఫిర్యాదు మేరకు హవేళిఘణాపూర్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మల్లయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో గృహిణి..

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని శ్రీరాంమోహాలలో బుధవారం సాయంత్రం ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుందని జహీరాబాద్ టౌన్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. సంధ్యారాణి(24) తన భర్త బాలుతో కలసి శ్రీరాం మోహాలలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. భర్త ప్రైవేట్ ఉద్యోగి. ఆమెకు తల్లిదండ్రులు లేకపోవడంతో మేనమామలే వివాహం జరిపించారు. సంధ్యారాణి దంపతులకు ఏడాదిన్నర బాబు కూడా ఉన్నాడు. ఇదిలా ఉండగా, రెండు నెలలుగా కుటుంబ సభ్యుల నుంచి వేధింపులు ఎక్కువగా కావడంతో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సంధ్యారాణి ఉరి వేసుకుంది. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ నల్లమల రవి, ఎస్సై రాజశేఖర్ సందర్శించారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నల్లమల రవి

చికిత్స పొందుతూ ప్రభుత్వ ఉద్యోగి..

దుబ్బాకటౌన్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రభుత్వ ఉద్యోగి బుధవారం మృతిచెంచారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. దుబ్బాకకు చెందిన చింతల రవి(40) సిద్దిపేట రెవెన్యూ శాఖలో ఉద్యోగి. నాలుగు రోజుల క్రితం సిద్దిపేటకు వెళ్తుండగా రంగధామ్‌పల్లి చౌరస్తాలో బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి సంతాపాన్ని ప్రకటించారు.



ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడు...



పటాన్‌చెరు: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో ఉన్న ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన యూనిట్–4లో విద్యుదాఘాతంతో ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. పరిశ్రమ ఆవరణలోని ఐరన్‌బీమ్‌కు ఆనుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. పరిశ్రమలో పనిచేసే జోగిందర్ ప్రసాద్ గుప్తా కొంతకాలంగా ఓ ప్రైవేటు పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కాగా, బుధవారం ఉదయం 9.15 గంటలకు ఆవరణలో ఉన్న ఓ ఐరన్‌బీమ్‌కు ఆనుకోగా దాని నుంచి విద్యుత్తు రావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ 11 గంటలకు మృతి చెందాడు. మృతదేహాన్ని అతని అన్న రవీంద్ర ప్రసాద్ గుప్తాకు అప్పగించారు. మృతుడిది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లా భవర్‌కోల్ తాలూక సుఖదేరా గ్రామమని, ప్రస్తుతం మేడ్చల్ జిల్లా దుండిగల్ తండాలో ఉంటున్నాడని పోలీసులు తెలిపారు. జోగిందర్ ప్రైవేటు పరిశ్రమలోని ఫ్యాబ్రికేషన్ సెక్షన్‌లో కొంత కాలంగా కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఉద్యోగి దుర్మరణం

పటాన్‌చెరుటౌన్: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. ముత్తంగి గ్రామానికి చెందిన నల్లవల్లి మోహన్‌రెడ్డి(52) ఓ ప్రవేట్ కంపెనీలో ఉద్యోగి. మంగళవారం రాత్రి పోచారంలో జరిగిన ఓ శుభకార్యానికి భూపాల్‌రెడ్డితో పాటు మోహన్ రెడ్డి వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా పోచారం చౌరస్తా వద్ద ఓ గుర్తుతెలియని ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో మరో బైక్‌పై కూర్చున్న మోహన్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు డాక్టర్లు తెలిపారు. బైక్ నడుపుతున్న భూపాల్ రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు దర్యాప్తులో ఉంది.



ప్రేమ వ్యవహారమే కారణమా?

- అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి
- ఏడాది క్రితం పెళ్లి.. రెండేళ్లుగా మరో యువతితో ప్రేమ
- కారణాలు అన్వేషిస్తున్న పోలీసులు



నారాయణనాయక్ మృతదేహం

మనూరు(నారాయణఖేడ్): అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన సంఘటన నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఔదత్‌పూర్ తండాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఔదత్‌పూర్ తండాకు చెందిన నారాయణనాయక్(26) అనుమానస్పద స్థితిలో చెట్టుకు ఉరివేసుకుని ఉండటంతో బుధవారం ఉదయం తండావాసులు గుర్తించారు. మృతుడికి ఏడాది క్రితం నారాయణఖేడ్ మండలం మాద్వార్ తండాకు చెందిన మీరాభాయితో వివాహం జరిగింది. ఇదిలా ఉండగా, స్థానిక తండాకు చెందిన ఓ అమ్మాయితో రెండేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో సదరు అమ్మాయి మంగళవారం నాగల్‌గిద్ద పోలీసులను ఆశ్రయించగా.. ఎస్సై సందీప్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈక్రమంలో బుధవారం ఉదయం నారాయణనాయక్ ఉరివేసుకుని కనిపించడంతో తండాలో తీవ్ర ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల సమాచారం మేరకు ఖేడ్ సీఐ సైదానాయక్, ఎస్సై సందీప్ సంఘటనా స్థలానికి పరిశీలించారు. మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖేడ్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత బుధవారం ఉదయం స్థానిక పెద్దల సమక్షంలో ఇరు కుటుంబ సభ్యులు పంచాయతీ నిర్వహించుకోవాలనుకున్నారని, అయితే అంతలోపే నారాయణనాయక్ మృతిచెందాడని చెప్పారు. జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తాము భావిస్తున్నామన్నారు.

ఆ హాస్టల్‌కు తాళం

రత్నపురి కళాశాలలో భయం భయం



హాస్టల్ గేటుకు తాళం

హత్నూర(సంగారెడ్డి): తోటి విద్యార్థి ఆత్మహత్య ఘటనను రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మరచిపోలేకపోతున్నారు. హత్నూర మండలం తుర్కలఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సహస్ర(17) ఆదివారం రాత్రి హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ తరుణంలో కాలేజీలో చదువుతున్న 150 మంది విద్యార్థుల్లో 78 మంది బాలికలు.. సహస్ర ఆత్మహత్యపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. దీంతో విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లిపోవడంతో బుధవారం హాస్టల్‌కు తాళం వేశారు. ఆదివారం వరకు కళాశాల, హాస్టల్‌కు యాజమాన్యం సెలవులు ప్రకటించింటి.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
26.0°/22.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


W

SAKSHI TV సాక్షి


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. స్వామివారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా భక్తులు దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్ధన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి ఉ.6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30కు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

ఆలయంలో గురువారం గదుల సమాచారం:

రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 31 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్: 95537 83488.





Padi-Panta

అవగాహనే పంటకు రక్షణ

- పత్తి, సోయాబీన్ పంటలకు సస్యరక్షణ చర్యలు అవసరం
- జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్

జగదేవ్‌పూర్ (గజ్వేల్): ప్రస్తుతం పత్తి, సోయాబీన్ పంటలను రసం పీల్చే పురుగు, కాండం తొలిచే పురుగు విపరీతంగా నాశనం చేస్తోంది. అవగాహన లేమితో రైతులు అనేక మందులు పిచికారీ చేస్తుండటంతో పురుగు చావడం లేదు. ఈక్రమంలో పత్తి, సోయాబీన్ పంటల్లో కాండం పీల్చే పురుగు, రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు.



సోయాబీన్ కాయను ఆశించిన పురుగు

పత్తిలో రసం పీల్చే పురుగు నివారణ:

- నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది.
- రసం పీల్చే పురుగు నివారణకు తొలిదశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారీ చేయకుండా.. కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి.
- కాండానికి మందు పూత మూడుసార్లు అంటే 30–45 రోజుల్లో మోనో క్రోటోపాస్, నీరు 1:4 నిష్పత్తిలో, 60 రోజుల వయస్సులో ఇమిడా క్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.

తెల్లదోమ నివారణ:

- ఈ దోమ నివారణకు మందుల పిచికారీతో పాటు మార్కెట్‌లో లభించే పసుపు రంగు జిగురు పూసిన అట్టలు(ఎల్లోస్టిక్ ట్రాప్స్) ఎకరానికి పది చొప్పున అమర్చితే.. తెల్లదోమలు జిగురుకు అతుక్కొని చనిపోతాయి.
- వయ్యారిభామ, తుత్తుర బెండలాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ లేకుండా చూసుకోవాలి.
- ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంటవెంటనే పిచికారీ చేయకుండా.. వేర్వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను పిచికారీ చేయాలి.



శ్రావణ్‌కుమార్

సోయాచిక్కుడులో ఆకు ముడత, ఆకుగూడు పురుగు నివారణ:

ఈ పురుగు ఆకుల అంచులను లేదా ఆకులపై గూడు కట్టుకుని పత్రహరితాన్ని గీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1:5 గ్రాములు లేదా క్వినాల్‌పాస్ 2 మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

కాండం తొలిచే ఈగ నివారణ:

- విత్తన సోయా చిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆలస్యంగా ఆశించి నష్టపరుస్తుంది. ఈ పురుగు తల్లి పురుగుల చేత ఆకులపై చిన్నగుంటలు చేసి గుడ్లు పెడతాయి. గుడ్ల నుంచి వెలువడిన లార్వాలు ఆ కాండంలోకి చేరి తినడం వల్ల మొక్కల వడిలి.. పూర్తిగా ఎండిపోతాయి.
- దీని నివారణకు ఎసిఫేట్ 1:5 గ్రాములు లేదా క్లోరీపైరీఫాస్ 2:5 మిల్లీ లీటర్, డైక్లోరోవాస్ ఒక మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గులికలు 5 కిలోలు వేయాలి.

పండ్ల మొక్కల పంపిణీ

సిద్దిపేటరూరల్: సిద్దిపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హరితహారంలో భాగంగా ఎంపీపీ ఎర్ర యాదగిరి పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హరితహారంలో భాగంగా గతంలో ముదిరాజులకు సీతాఫల మొక్కలు, గీత కార్మికులకు ఈత,తాటి మొక్కలను పంపిణీ చేయడంతో పాటు ట్రీగార్డులు అందించామని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి ఎక్కువ మొత్తంలో మొక్కలు పంపిణీ చేశామన్నారు. పాడి గేదెల కోసం షెడ్లు నిర్మించుకునేవారికి, వారం రోజుల్లో నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గ్యార వజ్రవ్వ, ఎంపీటీసీ దండు రాజు, సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, టీఆర్‌ఎస్ నాయకులు గ్యార యాదగిరి, పెద్ది భిక్షపతి, వార్డు మెంబర్ తిరుపతిరెడ్డి, ఎఫ్‌ఎ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు





సిద్దిపేట కమాన్: సిద్దిపేటలోని అంబేద్కర్ నగర్‌లో 15 రోజులుగా ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఈ దారిలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ఈ రోడ్డుపై నడిచేదెలా?

- అధ్వానంగా పారిశుద్ధ్యం
- మౌలిక సదుపాయాలు లేక అవస్థలు
- మహాశక్తినగర్ కాలనీ వాసుల ఆందోళన
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



రోడ్డు పక్కనే నిలిచిన మురుగునీరు



చిన్న వర్షానికే రోడ్డంతా బురద


సిద్దిపేటఅర్బన్:

అభివృద్ధిలో అగ్రగామిగా ఉందని ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్నా సిద్దిపేట పట్టణంలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని మహాశక్తినగర్‌లో రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షాలకే మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. చెత్తాచెదారం నిండిపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దోమల బెడద ఎక్కువవుతోంది. అనారోగ్య సమస్యలూ పొంచి ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ కాలనీ పరిస్థితిపై మంత్రి హరీశ్‌రావు స్పందించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

మౌలిక వసతుల లేమి

పట్టణంలోని మహాశక్తినగర్‌లో కొన్నేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేక కాలనీవాసులు అవస్థతలు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరంతా రోడ్లపైకి చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అడుగు బయటపెట్టలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

డ్రైనేజీ నిర్మించాలి



మా కాలనీలో డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైకి చేరుతోంది. దాంతో దోమలు కూడా వ్యాప్తి చెందుతున్నాయి. రోగాల బారిన పడుతున్నాం. రాత్రి సమయంలో ఇంట్లో ఉండలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలి.

–ఎల్లయ్య, మహాశక్తినగర్

అధికారులకు పట్టింపు లేదు



మహాశక్తినగర్ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు లేక తీవ్ర అవస్థతలు పడుతున్నాం. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మంత్రి హరీశ్‌రావు మా కాలనీ బాధలను గుర్తించి ఆదుకోవాలి. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

– శ్రీను, కాలనీవాసి

న్యూస్ బాక్స్

అదనపు బస్సులకోసం వినతి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లికి అదనపు బస్సులు నడిపించాలని యాదవ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గందమాల కనకయ్య కోరారు. ఈమేరకు బుధవారం సిద్దిపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. బస్సులు సరిపడా లేక విద్యార్థులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతర సమయంలో బస్సులతో లక్షల ఆదాయం సమకూరుతున్నా మిగతా సమయంలో బస్సు నడిపించడం లేదన్నారు. ఆలయం వరకే బస్సులు ఉండడంతో విద్యార్థులు రోజూ కిలోమీటర్ నడవాల్సి వస్తోందని, ఊర్లోకి వచ్చే ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరు

తపస్ జిల్లా కార్యదర్శి గోపాల్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా కార్యదర్శి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఆందోళనలు చేస్తామన్నారు. సీపీఎస్ విధానం ఉపాధ్యాయులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం సామూహిక సెలవులతో నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవదాసు, మహదేవ్‌రాజు, అర్జున్, రాజు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

నంగునూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు రవి, లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం నంగునూరులో విలేకరులతో మట్లాడుతూ గురువారం కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు అందిస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం మొండి వైఖరి వీడి పాపింఛన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

టీపీబీఓ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

సిద్దిపేట జోన్: మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ మున్సిపల్ టీపీబీఓ హబీబున్నీసాపై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందించారు. పట్టణంలో మూడంతస్తుల భవన నిర్మాణాన్ని ఆపడంలో టౌన్ ప్లానింగ్ అధికారి విఫలమైతే కలెక్టర్ ఆమెను సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. నాయకులు ప్రభాకర్‌వర్మ, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు వహీద్ ఖాన్, ఖలీమొద్దిన్, అత్తు, చాంద్‌పాషా, అరీఫ్, వాహెబ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ఇంకెప్పుడు?

చేర్యాల(సిద్దిపేట): జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దత్తత గ్రామమైన చేర్యాలలో అబివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ముస్త్యాల గణేశ్ కోరారు.పెద్దచెరువు సుందరీకరణ, బాలుర ఉన్నత పాఠశాల, రైతు బజార్ నిర్మాణాలకు నిధులు మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే పనులు ప్రారంభించిన చేపల మార్కెట్ నిర్మాణం నేటికీ మొదలు కాకపోవడం దారుణమన్నారు. సమావేశంలో నాయకులు భూమయ్య, స్వామి, మాజిద్, దామోదర్, మల్లయ్య, శ్రీనివాస్, నాగరాజు, సిద్దులు, శ్రీనివాస్, సురేందర్, వెంకటేశ్, మహేశ్, బాలరాజు పాల్గొన్నారు.

కాలనీ రక్షణకు డిమాండ్

సిద్దిపేట జోన్: పట్టణంలోని న్యూ అంబేద్కర్ కాలనీ నిర్మాణానికి అనుమతులిచ్చి అడ్డంకులను తొలగించాలని కోరుతూ బుధవారం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గ్యాదరి రవి మాట్లాడుతూ నిరుపేద దళితులకు పంపిణీ చేసిన స్థలాల్లో నిర్మాణాలు చేపడితే అక్రమ నిర్మాణాలంటూ కూల్చేయడం తగదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూములకు రక్షణ కల్పించి మౌలిక వసతులు కల్పించాలన్నారు. టీపీఓ, వీఆర్వో, వీఆర్‌ఏలపై సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల కృష్ణ, వెంకటస్వామి, జగన్, దాసరి రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పిచ్చి మొక్కలు తొలగించరా?



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో రోడ్డుపక్కనే పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డును కమ్మేశాయి. రోడ్డు వెంట వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిచ్చి మొక్కలతో కూడిన పొదలతో విష పురుగుల బారిన పడే ప్రమాదముంది. వాటర్ ట్యాంకు చుట్టూ చెట్లు కమ్మేయడంతో ట్యాంకు వృథాగా మిగిలింది. అధికారులు స్పందిస్తే కాలనీ ప్రజల ఇబ్బందులు తొలగుతాయి.

–దండ్ల సుధాకర్, చిన్నకోడూరు

రిమ్ జిమ్ సిద్దిపేట

▶మొదటిపేజీ తరువాయి

ఆలోచనల మేరకు తాజాగా ఓపెన్ జిమ్ ఏర్పాటు కానుంది. కౌన్సిలర్ చిన్నా తన సొంత నిధులు రూ.3 లక్షలతో ఎంపీడీఓ చౌరస్తా వద్ద ఫుట్‌పాత్‌పై దీన్ని ఏర్పాటు చేశారు. నిత్యం వేలాది మంది సిద్దిపేట పట్టణంలోని నలువైపులా వాకింగ్ చేస్తుంటారు. నడకతో పాటుగాఅక్కడికక్కడే బహిరంగంగా వ్యాయామం చేసేందుకు, చిన్నపాటి కసరత్తులకు ఇది ఉపయోగపడనుంది. సిద్దిపేట పాత బస్టాండ్ నుంచి పొన్నాల చౌరస్తా వరకు వాకింగ్ చేసే వందలాది మంది దీన్ని వినియోగించుకోనున్నారు. మినీ స్టేడియంలోని జిమ్‌కు తాకిడి పెరగడంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు అంశం తెరపైకి వచ్చింది. గురువారం దీనిని మంత్రి హరీశ్‌రావు ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు. దీనికి లభించే స్పందనను బట్టి మెదక్, కరీంనగర్ రోడ్డుతో పాటు మరికొన్ని వాకింగ్ ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారు.

తెల్లబోతోంది!

▶మొదటిపేజీ తరువాయి

సేకరిస్తున్నారు. వీటిని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచి వచ్చే గన్నీ బ్యాగుల్లోకి మారుస్తున్నారు. 25 కేజీల చొప్పున ఓ బస్తాగా మార్చి కొందరు రైసు మిల్లుల యజమానులు ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. కిలో రూ.20 నుంచి రూ.25 చొప్పున నిర్ణయించి మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు, భువనగిరి, సూర్యాపేట జిల్లాల మీదుగా ఏపీలోని కాకినాడ రేవుకు, అక్కడి నుండి దక్షిణాసియా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

సన్నబియ్యంగా మార్చి విక్రయాలు

బియ్యం దొడ్డుగా ఉన్నాయని రేషన్ లబ్ధిదారులు వ్యాపారులకు అమ్ముతుండగా, వాటినే మిల్లర్లు సన్నగా చేసి మార్కెట్‌లోకి తెస్తున్నారు. తిరిగి ఇదే బియ్యాన్ని లబ్ధిదారులు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉంది. జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి రేషన్ బియ్యం రూ. 8 నుంచి రూ.10 కిలో చొప్పున కొనుగోలు చేసి వాటిని మిల్లింగ్ చేయడం, పాలిష్ చేయడం వంటి ప్రక్రియల ద్వారా సన్నగా మారుస్తున్నారు. వీటినే తిరిగి సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల వంటి ప్రాంతాల్లో సన్న బియ్యంగా కిలో రూ. 40 నుంచి రూ.50కి విక్రయిస్తున్నారు. అయితే ఈ బియ్యాన్ని పలుమార్లు మిల్లింగ్ చేయడం, పాలిష్ చేయడంతో అందులో ఉన్న ప్రొటీన్లు, ఇతర విటమిన్లు పోతాయని, ఆ బియ్యం తింటే ఆకలి తీరడమే మో కానీ అనారోగ్యం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. మరికొందరు మిల్లర్లు తక్కువ ధరకు బియ్యం సేకరించి వాటినే క్వింటాకు రూ.2,850 చొప్పున ప్రభుత్వానికి విక్రయిస్తున్నట్లు సమాచారం.

వరుస సంఘటనలతో బట్టబయలు

జిల్లాలో జగదేవ్‌పూర్, అంగడి కిష్టాపురం, రామాపురం, రాయప్రోలు, చిట్యాల, మిరుదొడ్డి ప్రాంతాల్లో ఇటీవల టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్‌లై అధికారులు నిర్వహించిన దాడుల్లో అక్రమ బియ్యం దందా బట్టబయలైంది. ఈ దందాలో పలువురు అధికారులకు లక్షల్లో మామూళ్లు అందుతున్నాయని, అందుకే పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లా అధికారులు దాడులు ముమ్మరం చేస్తే మరిన్ని అక్రమ నిల్వలు బయటపడే అవకాశం ఉంది.

దాడులు ముమ్మరం చేస్తున్నాం..



జిల్లాలో రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న మాట వాస్తవమే. ఇటీవల జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో పలు రైస్‌మిల్లులపై దాడులు నిర్వహించి బియ్యం పట్టుకున్నాం. అక్రమ వ్యాపారులకు అనుమానం రాకుండా 25 కేజీల సంచుల్లో బియ్యం సరఫరా చేస్తున్నారు. రేషన్ బియ్యంతో వ్యాపారం చేయడం నేరం. దాడులు ముమ్మరం చేసి అక్రమ నిల్వలను బయటపెడతాం.

– వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి

బైక్ ఢీ: రోడ్డు దాటుతున్న వ్యక్తి మృతి

ములుగు(గజ్వేల్):

ములుగు రాజీవ్ రహదారిపై స్టేజీ వద్ద బుధవారం రాత్రి 8 గంటలకు బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్‌రావు తెలిపిన ప్రకారం.. ములుగుకు చెందిన మహ్మద్ ఖాషీమ్ (50) రాత్రి ములుగు స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్నాడు. గజ్వేల్ నుంచి వంటిమామిడి వైపు వేగంగా వెళ్తున్న బైక్ ఖాషీమ్‌ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతనిని వంటిమామిడిలోని ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కాగా, బైక్ నడుపుతున్న యాదగిరికి కూడా తీవ్ర గాయాలయ్యాయని, ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. కాగా, ములుగు స్టేజీ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ఆగ్రహించిన స్థానికులు రాజీవ్ రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలంటూ రాస్తారోకో చేశారు.

టౌన్ ప్లానింగ్ అధికారి సస్పెన్షన్

సిద్దిపేటజోన్:

సిద్దిపేట మున్సిపాల్ టౌన్ ప్లానింగ్ అధికారిని హబీహున్నిసాను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా.. నియత్రించడంలో టీపీబీఓ హాబీహున్నిసా నిర్లక్ష్యంగా వ్యవహరించారని భావిస్తూ, ఆమెను సస్పెండ్ చేశారు.

పల్లెకు పట్నం కళ

▶మొదటిపేజీ తరువాయి

తలుపులు తట్టింది. మెదక్ జిల్లాలో పాపన్నపేట, సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్, సిద్ధిపేట జిల్లాలో గజ్వేల్ మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. మూడేళ్ల ప్రణాళికగా కొనసాగే ఈ మిషన్ ద్వారా విడతల వారీగా రూ.32 కోట్లు విడుదల కానున్నా యి. ఒకప్పుడు కళకళలాడిన పల్లెలకు ఇప్పుడు కనీస వసతులు కరువై, బతుకు బరువై జనాలు పట్నం బాట పడుతున్నారు. దీంతో పల్లెలు కళ తప్పుతున్నాయి. చేజారుతున్న పరిస్థితిని చక్కదిద్దేందుకు కేంద్రం నడుం బిగించింది. శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ పేరుతో ప ల్లెల్లో ఆర్థిక, భౌతిక, సామాజిక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసింది. గ్రామాల స్వరూపం దెబ్బతినకుండా మూడేళ్లలో మూడు వందల క్లస్టర్ల ను (సమూహాలు) అభివృద్ధి చేయనున్నారు. ఒక్కో క్లస్టర్ కింద సుమారు 25వేల నుంచి 50వేల జనాభా ఉంటుంది.



రూర్బన్ మిషన్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రాంబాబు

క్లస్టర్‌కు రూ.32 కోట్లు

కలెక్టర్ల ప్రతిపాదనల ఆధారంగా పాపన్నపేట, నారాయణఖేడ్, గజ్వేల్ క్లస్టర్లు ఈ పథకం కింద ఎంపికయ్యాయి. వీటి అభివృద్ధికి మూడేళ్ల వ్యవధిలో మండలానికి రూ.32కోట్ల చొప్పున విడుదల చేస్తారు. మొదటి విడత కింద ఇప్పటికే రూ.9కోట్లు విడుదలయ్యాయి. క్రిటికల్ గ్యాప్ ఫండింగ్ కింద మంజూరు చేసే ఈ నిధులను..ఇప్పటికే నిధులు సరిపోక ఆపివేసిన పనులకు, మరింత అభివృద్ధి చేయాలనుకున్న పనులకు, వివిధ శాఖల నుంచి టై అప్‌గా ఇచ్చే నిధులు జోడించి వినియోగించుకోవచ్చు. ఇందుకోసం గ్రామాలలో 32 అంశాలపై సర్వే నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9లోగా సర్వే నిర్వహించి 18లోగా పనులను గుర్తిస్తారు. అనంతరం అంచనాలను తయారు చేయించి ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపుతారు. అక్కడి నుంచి పనులు మంజూరవుతాయి.

14 అంశాలకు ప్రాధాన్య

తాగునీరు తప్ప 14 అంశాలకు ఈ పథకం కింద ప్రాధాన్యం ఇస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి, విద్య, వర్మీకల్చర్, పశుగణాభివృద్ధి, డెయిరీ, మత్స్య, ఉద్యానవనం, గోదాములు, గిడ్డంగులు, దవాఖానల ఆధునికీకరణ, సంచార వాహనం, సంపూర్ణ పారిశుధ్యం, తడి, పొడి, ఘన చెత్త నిర్వహణ, లెడ్‌బల్బుల వినియోగం, డ్రైనేజీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, సౌరశక్తి వినియోగం, డిజిటల్ అక్షరాస్యత, మహాప్రస్థానాల నిర్మాణం, ఇంటర్నెట్ వినియోగం సేవలు, నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పన తదితర అంశాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

భారతీహోళికేరికి.. పాపన్నపేట జయహో

సంస్థానాధీశుల కోటగా పేరుగాంచిన పాపన్నపేట మండలానికి పూర్వవైభవం రాబోతోంది. కలెక్టర్ భారతీహోళి కేరి చొరవతో మండలం రూర్బ న్ మిషన్‌కు ఎంపిక కావడంతో ఇక్కడి ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తమ మండల సమస్యలు తీరుతాయని, పట్టణ సౌకర్యాలు లభిస్తాయని ఆనందపడుతున్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ డీఓ రాంబాబు రూర్బన్ మిషన్‌పై అవగాహన కల్పించారు.

'మిషన్ భగీరథ' సందర్శించిన ఎంపీ బృందం

గజ్వేల్‌రూరల్ :


ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు రాష్ట్ర ప్ర భుత్వం చేపట్టిన 'మిషన్ భగీరథ' హెడ్ వర్క్స్ ప్రాంతాన్ని మధ్యప్రదేశ్‌కు చెంది న ఇంజనీరింగ్ అధికారుల బృందం బుధవారం సందర్శించింది. కోమటిబండ గుట్టపై నిర్మించిన సంప్‌హౌస్ వ ద్దకు వచ్చిన బృందం సభ్యులు గోదా వరి జలాలను సరఫరా చేస్తున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్ విధానం, పనితీరు, నీటి సరఫరా, ప్రాజెక్టు నిర్మాణానికి పట్టిన సమయం, ఖర్చుపై ఆరా తీశారు. అనంతరం గిరిపల్లిలో జరుగుతున్న నీటి సరఫరా తీరును బృందం సభ్యులు ఏకే శ్రీవాత్సవ, సంజయ్ వాద్వా, శ్యామ్ వర్మ, విశాల్‌మెహ్రా (జబల్‌పూర్), ఈఈలు పీకే రఘువంశి (భోపాల్), పంకజ్ విజయ్‌వర్గీయ (భోపాల్), ఏఈలు జీపీ గనోతే (భోపాల్), ప్రశాంత్‌శర్మ (గ్వాలియర్), ప్రదీప్‌సిన్హా (భోపాల్) క్షేత్ర స్థాయిలో పరిశీలించి గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరికి సీఈ విజయ్‌ప్రకాష్, ఈఈ రాజయ్య, డీఈ కమలాకర్ అవసరమైన సమాచారాన్ని అందించారు.



కోమటిబండ గుట్టపై నిర్మించిన 'మిషన్ భగీరథ' పథకం పనితీరును తెలుసుకుంటున్న మధ్యప్రదేశ్ ఇంజనీరింగ్ బృందం సభ్యులు


ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





గాడి మే గంజాయ్..

ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా

రైళ్లలో నిరంతర తరలింపు

రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం

వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

‘కోణార్క్’లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

బురుజుకు బూజు!

శిథిలావస్థల్లో ఏళ్ల నాటి నిర్మాణాలు

చరిత్రను కాపాడాలని ప్రజల విజ్ఞప్తి



గుమ్మడిదల గ్రామంలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న బురుజు

చరిత్రను కాపాడాలి



శిథిలావస్తలో ఉన్న బురుజులకు పురావస్తు శాఖ మరమ్మతులు చేయించాలి. నాటి కట్టడాల ప్రాముఖ్యతను భావితరాలకు, ప్రస్తుత ప్రజలకు వివరించే కార్యక్రమాలను చేపట్టాలి. లేదంటే చరిత్రపై చాలామందికి కనీస అవగాహన కూడా లేకుండా పోయే ప్రమాదం ఉంది.
– రామకృష్ణ,
యువజన సంఘాల సమితి
మండల అధ్యక్షుడు, జిన్నారం

చారిత్రక కట్టడాలు, ఆనవాళ్లు సజీవంగా ఉంటేనే.. చరిత్ర గురించి భవిష్యత్తు తరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. అయితే, ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక పురాతన నిర్మాణాలు కనుమరుగవుతున్నాయి.



జంగంపేటలోని బురుజు



నల్లవల్లి గ్రామంలో భారీ రాతి బురుజు

జిన్నారం(పటాన్‌చెరు):

17వ శతాబ్దంలో అసఫ్‌జాహీలు తెలంగాణ ప్రాంతాన్ని పాలించినట్టు చరిత్ర చెబుతోంది. ఈక్రమంలో అటవీ శాతం ఎక్కువగా ఉన్న తమ ప్రాంతంపై ఇతర రాజ్యాలు దండెత్తకుండా ఉండేందుకు అతిపెద్ద రాతి కట్టడాలు నిర్మించారు. సైనికులు ఈ కట్టడాలపై ఉండి.. గస్తీ కాస్తుండేవారు. కాగా, అంతటి ఘనమైన చరిత్ర కలిగిన బురుజులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. జిన్నారం మండలంలోని జంగంపేట, జిన్నారం, రాళ్లకత్వతో పాటు గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి తదితర గ్రామాల్లో సుమారు 20 రాతి బురుజులు ఉన్నాయి. ఇవి సుమారు 100 మీటర్ల నుంచి 500 మీటర్ల ఎత్తు వరకు ఉంటాయి. ప్రస్తుతం ఈ బురుజులపై చెట్లు పెరిగిపోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. పాములు, ఇతర విషపు కీటకాలు రాతి కట్టడాలపై కనిపిస్తుండటంతో ప్రజలు అటువైపు వెళ్లాడానికి భయపడుతున్నారు. అంతే కాకుండా బురుజుల పక్కనే ఉన్న ఇళ్లపై కట్టడాల రాళ్లు పడుతున్నాయి. చరిత్రకు సాక్ష్యంగా నిలిచే ఇలాంటి కట్టడాలను ప్రభుత్వం పరిరక్షించాలని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలకు పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

విష పురుగులకు అడ్డా

మా గ్రామంలో అతిపెద్ద రాతి కట్టడం ఉంది. ఎళ్ల క్రితం ఈ భవంతిలో రాజులు నివసిస్తుండేవారని గ్రామ పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం ఈ కట్టడాల్లో విష పురుగులు కనిపిస్తున్నాయి. వాటిని బాగుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.
– మధు, నల్లవల్లి

చీకటి వెలుగులు



ఆధునిక యుగంలో ఎన్ని మార్పులు వస్తున్నా.. నమ్ముకున్న వృత్తిలోనే సంతృప్తి ఉంటుందనడానికి ఈ వ్యాపారి ఉదాహరణ. మహారాష్ట్రకు చెందిన మహ్మద్ అఖిల్ కామారెడ్డిలో ఉంటూ.. 40 ఏళ్లుగా నూనె దీపాలు విక్రయిస్తున్నారు. రోజూ వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ వీటిని అమ్ముకుంటున్నారు. లాభసాటిగా లేకున్నా.. నమ్ముకున్న వృత్తితో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన చెప్పారు.
– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట



మహ్మద్ అఖిల్ తయారు చేసిన లాంతర్

బజ్జీ మే సవాల్

బజ్జీతో ప్రతి ఒక్కరికీ రుచికరమైన అనుబంధం

రోజుకు ఒక్కసారైనా జిహ్వ చాపల్యాన్ని తీర్చుకోవాల్సిందే

శుభకార్యాల మెనూలోనూ చెరగని స్థానం

టేక్మాల్ మండలంలో నిత్యం వేలల్లో వ్యాపారం

టేక్మాల్(మెదక్):

సలసల కాగే నూనెలో అప్పుడే వేసిన బజ్జీ వాసనకు ఫిదా కానివారుండరు. వేడివేడి బజ్జీలపై కొంచం మిరపపొడి.. కాస్త నిమ్మరసం.. అలాగే పక్కన ఉల్లిగడ్డ పెట్టుకొని తింటుంటే ఆహా అనాల్సిందే. కాబట్టే రెండు అక్షరాల బజ్జీ మనిషితో రుచికరమైన బంధాన్ని ఏర్పరుచుకుంది. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్.. తిరిగి రాత్రి భోజనం... ఇలా ఏ సమయంలోనైనా ఒక్కసారి బజ్జీ రుచి చూడాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. ఏ శుభకార్యం జరిగినా.. వంటల మెనూలోనూ దీనికి ప్రత్యేక స్థానం ఉంటుంది. టేక్మాల్ మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల్లో దాదాపు 30 కుటుంబాలు.. తోపుడు బండ్లు, బజ్జీ సెంటర్ల ద్వారా ఉపాధి పొందుతున్నారు.

బజ్జీల్లో రకాలు

బజ్జీలలో అనేక రకాలు ఉన్నాయి. మిర్చీ బజ్జీ, ఉల్లి బజ్జీ, ఎగ్ బజ్జీ, ఎగ్‌బోండా, వంకాయ బజ్జీ, ఆలూ బజ్జీ, పొట్లకాయ బజ్జీ, కాకర బజ్జీ, క్యాబేజీ బజ్జీ, మసాల బజ్జీ, తమలపాకు బజ్జీ, అరటి కాయ బజ్జీ. వీటిలో మిర్చి బజ్జీకి ప్రత్యేక స్థానం ఉంది.

నాణ్యమైన ముడి సరుకు

నాణ్యమైన ముడి సరుకుతో తయారుచేసే బజ్జీ అంటే ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. శనగపిండి, అందులో కొంచం కారం, వాము, కొద్దిగా తినే సోడా కలిపి.. పచ్చిమిర్చిని మధ్యకు కట్ చేసి ముందుగా తయారుచేసుకున్న మిశ్రమంలో ముంచి.. బాగా కాగిన నూనెలో వేయిస్తే మంచి రంగుతో పాటు కరకరలాగే బజ్జీ తయారవుతుంది.

ప్రతి సీజన్‌లోనూ ఫుల్ బిజీ

బజ్జీకి ప్రత్యేకంగా సీజన్ అంటూ ఏమీ లేదు. ఏ కాలంలో అయినా ఈ వ్యాపారానికి గిరాకీ ఉంటుంది. అయితే, వర్షాకాలం, చలికాలంలో వేడి వేడి బజ్జీలకు ఆదరణ ఎక్కువగా ఉంటుంది.

ఎక్కువగా తింటే హానికరం

బజ్జీలు తింటే పెద్ద ప్రమాదం ఏమీ ఉండదని, కానీ అతిగా తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రెండు లేక మూడు బజ్జీలు తినడం వల్ల సమస్య ఉండదని, అదే పనిగా ఆరగిస్తే మాత్రం గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి, అల్సర్ తదితర సమస్యలు వస్తాయని చెబుతున్నారు.

వేలల్లో వ్యాపారం

ఒక్క టేక్మాల్ మండలంలోనే బజ్జీల వ్యాపారం నిత్యం వేలల్లో కొనసాగుతోంది. కాగా, ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి లక్షల పెట్టుబడి అవసరం లేదు. దీంతో అనేక మంది ఈ బిజినెస్‌పై మక్కువ చూపుతున్నారు. చదువుకున్నవారు సైతం బజ్జీల వ్యాపారాన్ని కొనసాగించడం గమనార్హం. అయితే, శనగపప్పు, మంచినూనెతో పాటు ఇతర సరుకుల ధరలు పెరిగినప్పుడు మాత్రం వ్యాపారులు కొంత ఇబ్బంది పడుతున్నారు.





బజ్జీలు వేస్తున్న సాయిబాబా

రుచిగా ఉంటేనే గిరాకీ



చాలా ఎళ్లుగా బజ్జీల వ్యాపారం ఉంది. రుచికరంగా ఉంటేనే ఈ బిజినెస్‌కు ఆదరణ ఉంటుంది. ప్రజలు కూడా తినడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ వ్యాపారం ఎంతో మందికి జీవనోపాధి అయ్యింది. చదువుకున్న వాళ్లు కూడా ఈ వ్యాపారం చేస్తున్నారు.
– సురేశ్, బజ్జీ సెంటర్ నిర్వాహకుడు, టేక్మాల్.

కొన్ని సెంటర్లలో మాత్రమే..



బజ్జీలు వేసేటప్పుడు మంచి వాసన వస్తుంది. అయితే, కొన్ని సెంటర్లలో మాత్రమే బజ్జీలు రుచిగా ఉంటాయి. మధ్యాహ్నం, రాత్రిళ్లు అన్నంతో పాటు బజ్జీ ఉండాల్సిందే. లేకుండా ముద్ద దిగదు. అంతగా అలవాటైంది. – కిషోర్, టేక్మాల్.

స్నేహితులతో కలిసి..



సాయంత్రం అయ్యిందంటే ఫ్రెండ్స్‌తో కలిసి టీ తాగడానికి బయటకు వెళ్తుంటా. ముందుగా మిర్చీ బజ్జీలు తిని ఆపై చాయ్ తాగుతాం. రెగ్యులర్‌గా ఒకే సెంటర్‌కు వెళ్తుంటాం. టేక్మాల్‌లో చాలా బజ్జీల బండ్లు ఉన్నా.. కొన్నిచోట్ల బాగుంటాయి.
– హీరాలాల్,
ఉపాధ్యాయుడు, టేక్మాల్





తెలంగాణ సంస్కృతికి జీవం పోస్తా...

ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ రావడం ఆనందగా ఉంది. నాలోని కళను గుర్తించి ప్రోత్సమించిన స్పందన యూత్ సభ్యులకు నా కృతజ్ఞతలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడానికి స్పందన యూత్ ఎంతో దోహదం చేసింది. కళారంగంపై మరింత అధ్యయం చేయాలని ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఊపిరి పోసేలా కృషి చేస్తా.
– ధర్మారం కుమార్, కళాకారుడు, మిరుదొడ్డి

పల్లె జానపదాలకు అతనో కేరాఫ్

జాతీయస్థాయిలో బహుమతులు అందుకున్న కుమార్

ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్



జిల్లా యువజనోత్సవాల్లో డప్పుల దరువుకు నాయకుడిగా..

కుమార.. జానపదం

పల్లె పదాలకు జానపదాల అల్లికలు వేయడంతో పాటు పాటలకు రాగమవుతాడు. డప్పుచప్పుళ్ల నడుమ.. కాలి గజ్జెల సవ్వడులతో పాటలను రక్తి కట్టిస్తాడు. మొత్తంగా జానపదాలకు నూతన ఒరవడిగా నిలుస్తూ.. ప్రతిభ చాటుతున్నాడు ధర్మారం కుమార్.

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ధర్మారం రుక్కవ్వ, చిన్న పోచయ్య దంపతుల కుమారుడు కుమార్. పల్లె పదాల అల్లికలతో పాటలు పాడుతూ, ఆ పాటలకు డప్పుల నాదాలనిస్తూ, కాలి గజ్జెలతో జానపదాలకు ఊపిరి పోస్తున్న కుమార్ ఖ్యాతి ఉమ్మడి జిల్లా సరిహద్దులు దాటి.. జాతీయ స్థాయికి చేరింది. ఇలా ఎన్నో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నాడు.



జిల్లాస్థాయి అవార్డులో కళాప్రదర్శన

'స్పందన' స్ఫూర్తి...

మండల కేంద్రమైన మిరుదొడ్డిలో సాంస్కృతిక, సామాజిక, క్రీడారంగాలకు సంబంధించి జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న స్పందన యూత్ క్లబ్‌లో 2004లో సభ్యత్వం పొందిన కుమార్.. అంచలంచలుగా ఎదిగి.. మంచి కళాకారుడిగా పేరు సంపాదించాడు. తొగుట మండలం రెసిడెన్సియల్ స్కూల్‌లో టెన్త్.. ఇంటర్, డిగ్రీ సిద్దిపేటలో పూర్తి చేశాడు. కుటుంబ పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో పార్ట్ టైం జాబ్ చేస్తూనే కరీంనగర్‌లోని రీసో కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్‌లో డీఎడ్ పూర్తి చేశాడు.

2004లో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో కళాంజలి విజ్ఞాన పీఠం నిర్వహించిన అంతర జిల్లాల సాంస్కృతిక కళా ప్రదర్శనలో కుమార్ చేసిన గోండు గుస్సాడి నృత్యానికి బహుమతి అందుకున్నాడు.



ఎన్‌వైకే జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేశం నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కుమార్

2005లో సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా యూత్ ఫెస్టివల్‌లో డప్పుల దరువు, గోండు ట్రైబల్ డాన్స్‌లు ప్రదర్శించి రాష్ట్రస్థాయి యువజన వారోత్సవాలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో గోండు ట్రైబల్ డాన్స్ బృందంలో పాల్గొని బహుమతి అందుకున్నాడు.

వరుసగా ఉమ్మడి జిల్లా యువజనోవత్సవాల్లో ఎంపికై 2006/07/08/09/10 సంవత్సరాల్లో హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని జిల్లాకు పేరు తీసుకొచ్చాడు.

2008లో విశాఖపట్నంలో నిర్వహించిన వైజాగ్ కళోత్సవంలో పాల్గొని తెలంగాణ బోనాల జాతర కళాప్రదర్శనల ద్వారా కళాప్రియులను ఆకట్టుకున్నాడు.

జాతీయ స్థాయిలో...

జాతీయ స్థాయిలోనూ కుమార్ తన జానపద ఆట, పాటలతో ప్రతిభ కనబరిచి ఎన్నో బహుమతులు కైవసం చేసుకున్నాడు. 2007లో ఢిల్లీలోని తెలంగాణ భవన్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పల్లె జాతర కార్యక్రమంలో పాల్గొన్నాడు. స్పందన యూత్, సిద్దిపేట నెహ్రూ యువ కేంద్రం సహకారంతో బిహార్‌లోని పాట్నా, తమిళనాడులోని డూండి, కర్ణాటకలోని మంగుళూరు, మహారాష్ట్రలోని సింధు దుర్గ్, అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ శిబిరాల్లో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక, సామాజిక సేవలు అందించి ప్రసంశలు అందుకున్నాడు.

సామాజిక సేవల్లో...

స్పందన యూత్‌లో కీలకపాత్ర పోషిస్తున్న ధర్మారం కుమార్.. 2010లో యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత పలు సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మూఢాచారాలను రూపుమాపడానికి తన కళారూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేందుకు సంఘం సభ్యుల ద్వారా కృషి చేస్తున్నాడు.

మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ ఎంట్రెన్స్‌లో...

కళలపై పట్టు సాధించాలన్న తపనతో ఈ ఏడాది హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంపీఏ పీజీ(మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్) ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలోనే ఫస్ట్ ర్యాంకు సాధించి.. తనలోని కళను చాటుకున్నాడు.

గర్వంగా ఉంది...



స్పందన యూత్ ప్రతినిధిగా ఉన్న ధర్మారం కుమార్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలోనే ఫస్ట్ ర్యాంకు సాధించడం మా యూత్‌కు గర్వంగా ఉంది. కుమార్ వద్ద జానపద కళల్లో శిక్షణ పొందుతున్న కళాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొని బహుమతులు పొందుతున్నారు. ఆయన మా జిల్లావాడు కావడం మాకు గర్వంగా ఉంది.
– దశరథం, స్పందన యూత్ క్లబ్ అధ్యక్షుడు, మిరుదొడ్డి.

పర్యవేక్షణ లేదు



ప్రభుత్వం పేదలకు వైద్యం అందించాలని ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా అధికారుల పర్యవేక్షణ లేక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా నడవడం లేదు. డాక్టర్ సెలవులపై వెళ్తే మరో డాక్టర్‌ను నియమించాలి. లేక పక్క ఆరోగ్య కేంద్రం డాక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలి. జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలియడం లేదు.

– కంచరి మమత, జెడ్పీటీసీ



అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రం

ఇదేం దవాఖానా..!

- డాక్టర్, సిరంజీలు లేవు
- భ్రష్టుపట్టిన బయోమెట్రిక్
- ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న సిబ్బంది
- రోగులకు అందని వైద్యం
- ఇదీ.. అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి



ఖాళీగా ఉన్న డాక్టర్ కుర్చీ..

అల్లాదుర్గం(మెదక్): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అధికారులు, మంత్రులు చెబుతున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోంది. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ విధానం భ్రష్టుపట్టింది. డాక్టర్ సెలవులపై వెళ్తే మరో డాక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నా.. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో, నెల రోజులుగా డాక్టర్ లేకుండానే ఆరోగ్య కేంద్రం కొనసాగుతోంది. రోగులకు వైద్యం అందడం లేదు. ఆరోగ్య కేంద్రంలో సిరంజీలు లేకపోవడంతో రోగులకు ఇంజక్షన్ ఇవ్వలేని దుస్థితి నెలకొంది. సిబ్బంది సైతం ఇతర పట్టణాల్లో ఉంటూ ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న దుస్థితి అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొంది. అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం డాక్టర్ దివ్యజ్యోతి మెటర్నరీ సెలవులపై వెళ్లారు. డాక్టర్ సెలవులపై వెళ్లి నెల రోజులైనా మరో డాక్టర్‌ను జిల్లా అధికారులు నియమించలేదు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది తమకు తోచిన విధంగా రోగులకు వైద్యం అందిస్తున్నారు. సిబ్బంది సంగారెడ్డి, జోగిపేట, పెద్దశంకరంపేట పట్టణాల్లో ఉంటూ ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలున్నాయి. డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది ఆడిందే ఆట.. పాడిందే పాటగా.. విధులు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్క గ్రామాలు, గిరిజన తండాలకు చెందిన రోగులు వైద్యం కోసం వస్తే ఆసుపత్రిలో ఎవరూ ఉండటం లేదని, సరైన మందులు, ఇంజక్షన్లు ఇవ్వడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇంజక్షన్ ఇవ్వడానికి సిరంజీలే లేవని అంటున్నారు. సిబ్బంది రెండు మూడు మాత్రలు ఇచ్చి పంపిస్తున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ తనకు తెలిసిన మందులను రోగులకు ఇస్తూ వైద్యం అందిస్తున్నారు. రోగులు ఆసుపత్రికి వెళ్తే ఇక్కడి సిబ్బంది ఇష్టానుసారంగా మాట్లాడుకుంటూ... తమను పట్టించుకోవడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్, స్టాఫ్‌నర్సు, ఏఎన్‌ఎం కుర్చీల్లో కూర్చుని... ఫోన్‌లో మాట్లాడుతూ వైద్య సేవలు అందించడం లేదని వాపోతున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది ఒకరు మందులకు ఓ ప్రైవేటు ఆర్‌ఎంపీ డాక్టర్‌కు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. పదేళ్లుగా అతను ఇక్కడ పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు సైతం స్థానికులు ఫిర్యాదు చేసిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి డాక్టర్‌ను నియమించాలని, రోగులకు వైద్యం అందేలా చూడాలని, మందులు బయటకు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


వైద్యం అందడం లేదు



అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదు. సిబ్బంది ఇతర ప్రాంతాల్లో ఉంటూ ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి.

– మహేశ్, అల్లాదుర్గం

దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి



‘సాక్షి’కి పోస్టు ద్వారా అందిన ఫిర్యాదు పత్రం

రేగోడ్(మెదక్): ‘మా పిల్లలకు కూడికలు, తీసివేతలు ఏమీరావు. ఉపాధ్యాయుడు నిర్లక్ష్యంగా విధులకు హాజరవుతున్నాడు. దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి’ అంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు కొత్వాన్‌పల్లి గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పత్రాన్ని బుధవారం ‘సాక్షి’ పోస్టు చేశారు. మండలంలోని కొత్వాన్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి రెండు మూడు రోజులకోసారి వచ్చి సంతకాలు చేసుకుని ఎంఆర్‌సీకి వెళ్తున్నారని ఆరోపించారు. తమ విద్యార్థులకు కూడిక, తీసివేతలు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా తాను విధులకు సక్రమంగానే వెళ్తున్నానని చెప్పారు. ఉద్దేశ పూర్వకంగానే ఎవరో పోస్టు చేసి ఉండొచ్చని చెప్పారు.

మూడో డెలివరీకి ప్రసూతి సెలవులా?

రామాయంపేట(మెదక్): ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు కేవలం రెండు డెలివరీలకు మాత్రమే ప్రసూతి సెలవులు మంజూరు చేస్తుండగా, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ఓ మహిళా టీచర్ మూడో డెలివరీకి సైతం ప్రసూతి సెలవులు తీసుకుని నిధులను దుర్వినియోగం చేసిన సంఘటన నిజాంపేట మండలం రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. ఈ స్కూల్‌లో పని చేస్తున్న ఓ మహిళా టీచర్‌కు ఉద్యోగం రాకముందే బాబు ఉన్నాడు. ఉద్యోగంలో చేరిన తరువాత ఆమెకు ఇద్దరు సంతానం కలిగారు. నిబంధనల మేరకు కేవలం ఇద్దరు సంతానికి మాత్రమే ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చిన ఉపాధ్యాయురాలు మూడో డెలివరీకి సైతం ప్రసూతి సెలవులు పొందారు. ఈ విషయాన్ని పలు ఉపాధ్యాయ సంఘాలు వెలుగులోకి తెచ్చాయి. మహిళా ఉపాధ్యాయురాలు డెలివరీ నేపథ్యంలో ఆరు నెలలు విధులకు హాజరు కాకుండానే ప్రతి నెలా వేతనం పొందారు. సుమారు రూ.1.39 లక్షల వరకు దుర్వినియోగం చేశారని తెలిసింది. ఎంఈఓ నర్సింహారెడ్డిని సంప్రదించగా ఈ విషయం దృష్టికి రాగానే ఈ నెల 21న ఉపాధ్యాయురాలికి నోటీసు ఇచ్చామన్నారు. ఆమె వద్ద నుంచి ఆరు నెలల కాలంలో తీసుకున్న వేతనాన్ని రికవరీ చేసినట్లు తెలిపారు.

జెడ్చెరువు తండాలో విలీనం చేస్తే ఆందోళన



ఈవోపీఆర్డీకి వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

రామాయంపేట(మెదక్): నూతనంగా పంచాయతీగా ఏర్పాటవుతున్న నిజాంపేట మండలంలోని జెడ్చెరువు తండాలో తమను విలీనం చేస్తే ఆందోళన చేస్తామని బచ్చురాజ్‌పల్లి తండా గిరిజనులు హెచ్చరించారు. ఈ మేరకు ఆ తండావాసులు బుధవారం రామాయంపేటకు తరలివచ్చి ఈ విషయమై అధికారులకు మొరపెట్టుకున్నారు. తాము ఇంతవరకు బచ్చురాజ్‌పల్లి పంచాయతీ పరిధిలోనే ఉన్నామన్నారు. తండాకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జెడ్చెరువు తండాలో తమ అంగీకారం లేకుండా ఎలా కలుపుతారని ప్రశ్నించారు. తమను జెడ్చెరువులో విలీనం చేస్తే అన్ని రకాలుగా ఇబ్బందులకు గురవుతామని అన్నారు. ఈ విషయమై తమకు న్యాయం జరగకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బచ్చురాజ్‌పల్లి పంచాయతీ తీర్మానం కాపీని అధికారులకు అందజేశారు. అనంతరం ఎంపీపీ ఈవోపీఆర్డీ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

రామాయంపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



రామాయంపేట(మెదక్): స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రామాయంపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కృష్ణసాయి ఆసుపత్రి వైద్యులు విశ్రాంత ఉద్యోగులు, ఇతరుల నేత్రాలను పరిశీలించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆప్తాలమిక్ అసిస్టెంట్ విజయకుమార్ తెలిపారు. ఎస్టీఓ శాబుద్దీన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెంటయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడిగా పీర్యానాయక్



పీర్యానాయక్‌కు నియామకపత్రం అందజేస్తున్న దామోదర

రేగోడ్(మెదక్): దోసపల్లి గ్రామ పంచాయతీ పట్టేపొలం తండాకు చెందిన పీర్యానాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమయ్యారు. హైదరాబాద్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ తన నివాసంలో బుధవారం పీర్యానాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన దామోదర రాజనర్సింహ, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షురాలు సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, సహకరించిన మండల నాయకులకు పీర్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నూరు కిషన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అనీల్‌కుమార్, సర్పంచ్ గంజి సంగమేశ్వర్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

రైతుబంధు కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్

రామాయంపేట(మెదక్): రైతుబంధు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్ సూచించారు. బుధవారం కమిటీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యానికి గిట్టుబాటు ధర లభించే వరకు యార్డు గోదాంలో నిల్వ ఉంచుకుంటే ఇందులో 80 శాతం మేర రుణం ఇస్తామన్నారు. సీఎం కేసీఆర్ రైతు శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. కమిటీ ఉపాధ్యక్షుడు అందె కొండల్‌రెడ్డి మాట్లాడుతూ రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. ఉత్తమ కార్యదర్శిగా ఎంపికైన యార్డు కార్యదర్శి మల్లేశంను ఘనంగా సన్మానించారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



యార్డు కార్యదర్శి మల్లేశంను సన్మానిస్తున్న దృశ్యం

పల్లె వాకిట్లోకి గోదావరి జలాలు

- డిసెంబర్ వరకు మిషన్ భగీరథ పనులు పూర్తి
- జిల్లాలో 774 ఆవాస ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులు
- 115 ఓహెచ్ఆర్ ట్యాంకుల ద్వారా 187 పల్లెలకు తాగునీరు
- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి



అవగాహన కల్పిస్తున్న ఈఈ శ్రీనివాసచారి

హుస్నాబాద్‌రూరల్: పల్లె వాకిట్లోకి గోదావరి జలాలను తెచ్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తోందని, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 2018 జనవరి నుంచి పల్లెలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడానికి పనులను వేగవంతం చేస్తు న్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాల యంలో బెజ్జంకి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేస్తున్న కాంట్రాక్ట ర్లకు, అధికారులకు పైపులైన్ల పనులు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 774 ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ద్వారా గోదావరి జలాలను అందించడానికి ప్రణాళికలు రూపొందించి పనులు చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలో 187 ఆవాస ప్రాంతాలకు పైపులైన్ నిర్మాణం పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. మొదట 34 గ్రామాల్లో పైపులైన్ పనులకు అనుమతులు వచ్చాయ న్నారు. నాలుగు మండలాలో 115 ఓహెచ్ఆర్ ట్యాంకు లను నిర్మించడానికి ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసిందన్నారు. 115 ట్యాంకుల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయ న్నారు. 80 ట్యాంకుల నిర్మాణం పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి కొత్త సంవత్సరం రోజు పల్లెలకు గోదావరి జలాలను అందిస్తామన్నారు. మిషన్ భగీరథ పైపులైన్‌కు నాణ్యత ప్రమా ణాలు పాటించడానికి హెచ్‌డీపీ పైపులను వాడుతున్నామన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్స్ ఇచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన ఎల్రక్టోఫిజన్ సాడెల్స్‌ను వాడటంతో భవిష్యత్‌లో లీకేజీలు ఉండవని చెప్పారు. ఒకరికి 100 లీటర్ల తాగునీటిని ప్రతి రోజూ అందిస్తామని చెప్పారు. అందరికీ సమానంగా తాగునీరు వచ్చేందుకు ఫ్లోకం ట్రోల్ వాల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఇచ్చిన జాబితా ప్రకారం నల్లా కనెక్షన్లు ఇస్తామన్నారు. ఇందులో వినియోగదారులకు ఎలాంటి ఖర్చులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జానకి, ఏఈ మమత, కోహెడ, బెజ్జంకి ఏఈలు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా రైతు సమన్వయ కమిటీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): రైతు సమన్వయ కమిటీలను గ్రామాల్లో పారదర్శ కంగా ఏర్పాటు చేయాలని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచించారు. బెజ్జంకిలో బుధవారం ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా ఆబాసుపాలు కాకుండా సభ్యులను ఎన్నుకోవాలన్నారు. గ్రామాల్లో 15 మంది రైతులను అన్ని కులాల నుంచి కమిటీల్లోకి తీసు కోవాలన్నారు. అందులో తప్పనిసరిగా 30 శాతం మహిళా రైతులుండా లని సూచించారు. మండల కమిటీలో 24 మంది రైతులను ఎంపిక చేసు కోవాలన్నారు. బెజ్జంకి వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్ది రైతులకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి



హెచ్ఎంకు సెలవుపత్రం అందజేస్తున్న టీచర్లు

కొండపాక(గజ్వేల్): బహుళ జాతి సంస్థల పెట్టుబడిదా రుల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ ను రద్దు చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రామ స్వామి కోరారు. ఎర్రవల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయు లందరూ సెప్టెంబరు 1న సామూహిక సెలవు పడుతున్న ట్లు సెలవు పత్రాలను హెచ్ఎంకు బుధవారం అందజేశా రు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ 2004 కు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి ఇస్తున్న బెనిఫిట్స్ 2004 తరువాత చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించేలా చట్టాన్ని సవ రించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న కలెక్టరేట్ ఎదుట టీఎస్ సీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాకు టీటీఎఫ్ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. కార్యక్ర మంలో జాక్టో సభ్యులు మహబూబ్‌అలీ, కనుకయ్య, అజీజ్, రాంచంద్రం, వెంకటయ్య పాల్గొన్నారు.

వీఆర్వోను విధుల్లోకి తీసుకోవాలని వినతి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు

సిద్దిపేటటౌన్: ప్రభుత్వ భూమిని పరిరక్షించ డంలో విఫలమయ్యాడని సస్పెండ్‌కు గురైన వీఆర్వో వెంకటేశ్‌ను తిరిగి విధుల్లోకి తీసు కోవాలని కోరుతూ బుధవారం వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని హైదరాబాద్ రహ దారిలో గల సర్వే నెంబర్ 1340లో 200 చద రపు గజాల భూమి అన్యాక్రాంతమైన విష యంలో వీఆర్వో తప్పేమి లేదన్నారు. ఆ భూమిని 25 ఏళ్ల క్రితమే అప్పటి ఎమ్మెల్యే, నేటి సీఎం చంద్రశేఖర్ రావు లబ్ధిదారుడికి పట్టా ఇచ్చారన్నారు. గతంలో సస్పెండ్ అయిన వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కోశాధికారి లింగం, ఉపాధ్యక్షుడు రాజు, డివిజన్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీనివాస్, జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

కొండపాక(గజ్వేల్): కేంద్ర, రాష్ట్ర ఉద్యో గులు అభద్రతా భావానికి గురయ్యేలా ప్రభుత్వం అమలు చేసిన సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 1న సిద్దిపేట జిల్లా కలెక్ట రేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవం తం చేయాలని టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి కోరారు. కుకునూరుపల్లి హైస్కూ ల్‌లో మంగళవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

గౌడజన హక్కుల కోసం ఉద్యమించాలి

తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): గౌడ జన హక్కుల సాధన కోసం ఉద్యమిం చాలని తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో తెలంగాణ సమితి సిద్దిపేట జిల్లా మొదటి మహాసభలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గౌడ కులస్తులు రాష్ట్రంలో పూర్తిగా వెనుకబాటుకు గురవుతు న్నారన్నారు. కల్లుగీత కార్పొరేషన్లకు పైసా కేటాయించకుండా తెలంగాణ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిప డ్డారు. రాష్ట్రంలో గీత కార్పొరేషన్లను పటిష్టం చేసి రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చైర్మన్లను నియ మించాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్ర మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కోశాధికారి బొమ్మ నర్సాగౌడ్, రాష్ట్ర నాయకులు నగేష్‌గౌడ్, హన్మంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బాలాగౌడ్, జిల్లా నాయకులు కిషన్‌గౌడ్, రాజాగౌడ్, పర్శరా ములుగౌడ్, అంజాగౌడ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘డబుల్ బెడ్‌రూమ్’లో ఆదర్శంగా నిలవాలి


- సమన్వయంతో పని చేస్తేనే లక్ష్య సాధన
- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి



‘డబుల్ బెడ్‌రూమ్’ పథకంపై గజ్వేల్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ భూంరెడ్డి

గజ్వేల్: సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహి స్తున్న గజ్వేల్ నియోజకవర్గాన్ని ‘డబుల్ బెడ్‌రూమ్’ పథకంలో ఆదర్శంగా నిలప డానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూ ంరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గజ్వే ల్‌లోని మండల పరిషత్ కార్యాలయం లో గజ్వేల్, ములుగు, వర్గల్, జగదేవ్‌పూ ర్, కొండపాక, మర్కూక్ మండలాల్లో ‘డబుల్ బెడ్‌రూమ్’ పనుల ప్రగతిపై ‘గడా’ ఓఎస్‌డీ హన్మంతరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూంరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలో మొదటి విడతలో భాగంగా 1,250 ఇళ్లను నిర్మించాలన్నా రు. గడువులోగా పనులను పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. నియో జకవర్గంలో ‘డబుల్ బెడ్‌రూమ్’ పథకా నికి ఎంపికైన ఖమ్మంపల్లి, నాగిరెడ్డిపల్లి(కొండపాక మండలం), వెలికట్ట, విశ్వనా థపల్లి, మేదినీపూర్, కొడకండ్ల, రిమ్మన గూడ, సింగాటం, అహ్మదీపూర్, నాచా రం, అనంతగిరిపల్లి, గోవిందాపూర్, తు న్కిఖల్సా, శ్రీగిరిపల్లి, ములుగు, క్షీరసా గర్, చిన్నతిమ్మాపూర్, అచ్చాయపల్లి, శ్రీ రాంపూర్, నాగిరెడ్డిపల్లి(ములుగు మండ లం), పాములపర్తి, శివారు వెంకటాపూ ర్, చాట్లపల్లి గ్రామాల్లో పనుల తీరుపై సమీక్ష నిర్వహించారు. ‘గడా’ఓఎస్‌డీ హన్మంతరావు మాట్లాడుతూ గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలో దసరాలోగా 50 బ్లాకుల్లో పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. దసరా రోజున గృహ ప్రవేశాలు చేపట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమీక్షలో గజ్వేల్–ప్రజ్ఞా పూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్ చైర్మన్ దుంబాల అరుణ, ఎంపీపీలు చిన్నమల్లయ్య, అనంతుల పద్మ, జెడ్పీటీసీ చిట్టి మాధురి, ఈఈడ బ్ల్యూఐడీసీ ఈఈ అనిల్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు



దీక్షలో కూర్చున్న వేములఘాట్ ప్రజలు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించాలని డిమాండ్ చేస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిర సన దీక్షలు నేటికి 452వ రోజుకు చేరాయి. బుధవారం నాటి దీక్షల్లో ఎర్ర న్నగారి హన్మంతారెడ్డి, రాగం బాగయ్య, జి.బాల్‌రాజు, డి.బాలయ్య, బి.నర్సింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు గ్రామాల రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించ కుండా జీఓ 123తో చెల్లించడం అన్యాయమన్నారు. గ్రామాన్ని, సాగు భూమిని కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామన్నారు.



వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీనాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

అర్జున్ రెడ్డి
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ

బీజేపీ మజ్దూర్ సెల్ పట్టణ కన్వీనర్‌గా శ్రీనివాస్

సిద్దిపేటఅర్బన్: బీజేపీ మజ్దూర్ సెల్ సిద్దిపేట పట్టణ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన మోత్కు శ్రీనివాస్‌ను నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి నియామక పత్రం అందించారు. తన నియామకంపై శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్, నాయకులు రాంచందర్‌రెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

'రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం'

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎకరాకు రూ. నాలుగు వేల పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని డీసీసీ కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి రైతులపై ప్రేమ ఉంటే ఎకరానికి రూ. 4 వేలు ఈ ఏడా ది నుంచే ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఏడాది తర్వాత ఎన్నికల సమయంలో మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మాయమాటలతో గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిలువునా దగా చేసిందన్నారు. నాలుగు విడతలుగా చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోయిందని విమర్శించారు. నిర్వాసితులకు వేర్వేరు పరిహారాలు చెల్లిస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, నరేశ్, రాజు, మహేందర్ తదితరులు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రతి ఇంటి ఎదుట మొక్క నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలని జెడ్పీటీసీ నమూండ్ల కమల అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా, పొలం గట్లపై మొక్కలు నాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు మూర్తి బాల్‌రెడ్డి, కీసరి పాపయ్య, ఎంపీడీఓ జాఫర్ ఖాన్, ఏపీఓ మల్లేశం పాల్గొన్నారు.





వైభవంగా నవరాత్రులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వినాయక నవరాత్రోత్సవాలు సిద్దిపేట పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. విశేషంగా అలంకరించిన మండపాల్లో గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. సాయంత్రం వేళ పలు మండపాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. వివిధ రూపాల్లో విఘ్నేశ్వరుడు కొలువుదీరాడు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నట్లు సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 75మందికి కళ్యాణలక్ష్మి కింద రూ.40లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదింటి బిడ్డల వివాహాలకు 75వేల రూపాయలను అందించడమే కాకుండా ప్రభుత్వాస్పత్రిలో జరిగే ప్రసవాలకు రూ.13వేలు, కేసీఆర్ కిట్లను అందిస్తున్నామని వివరించారు. ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందిస్తోందన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి గెజిటెడ్ సంతకం కోసం లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూడాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు సూచించారు. జెడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీలు కవిత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్టు అందజేత



బెజ్జంకిలో కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న రసమయి

బెజ్జంకి ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం జరిగిన కోంపెల్లి మేఘనకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం కేసీఆర్ కిట్టును అందించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, వైద్యాధికారి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన యువకులు

బెజ్జంకిలోని కలింగ, పాపన్నపల్లె యువజన సంఘాల నుంచి వంద మంది సభ్యులు బుధవారం సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

'గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం'

చేర్యాల(సిద్దిపేట): గ్రామాల్లో గుడుంబా విక్రయాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎక్సైజ్ సీఐ రమేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గుడుంబా విక్రేతలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాలలో 19, మద్దూరు 8, కొమురవెల్లి 3, కొండపాకలో 3 చొప్పున 33 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. మిగతా వారికీ ప్రోత్సాహకం అందుతుందన్నారు.

నేడు మంత్రి హరీశ్‌రావు పర్యటన

నంగునూరు(సిద్దిపేట): భారీ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు మండలంలో పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభిస్తారని ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ముండ్రాయి, నర్మేట, అప్పలాయిచెర్వు, మైసంపేట గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పనులకు శంకుస్థాపన, రెడ్డి సంఘం, శాలివాహన సంఘం భవనం, ముదిరాజ్ భవనం, సీసీ రోడ్డు నిర్మాణం, పంచాయతీ, అంగన్‌వాడీ, అదనపు తరగతి గదుల భవనాలకు భూమిపూజ చేయనున్నారు.

ప్రతేక పూజల్లో పాల్గొన్న జగదీశ్వర్ గుప్త



సిద్దిపేట టౌన్: నవరాత్రోత్సవాల సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్త పట్టణంలోని విక్టరీ చౌరాస్తాలో మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి సన్నిధిలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట యువజన విభాగం నాయకులు మేదరి విజయ్, నారాయణ, రాజలింగం, రాజశేఖర్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

కొమురవెల్లి(సిద్దిపేట): టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఐనాపూర్ సర్పంచ్ పబ్బోజు విజయేందర్ అన్నారు. మండలంలోని ఐనాపూర్‌లో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, రాజు, నర్సింహులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

రేపు సర్వసభ్య సమావేశం

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జాఫర్‌ఖాన్ తెలిపారు. ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

సిద్దిపేట రూరల్: ఎస్సీ కార్పొరేషన్ రుణం కోసం దరఖాస్తు చేసుకున్నవారికి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. దరఖాస్తుదారులు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హాజరు కావాలని ఎంపీడీఓ సమ్మిరెడ్డి తెలిపారు.

టీపీటీఎఫ్ నూతన కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ఉన్నత పాఠశాలలో బుధవారం టీపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా మనుపాటి బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా కనుకయ్య, ఉపాధ్యక్షులుగా సీహెచ్. విజయ్, కార్యదర్శిగా నాగభూషణం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రఘునందనాచారి, శివాజీ, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రాజిరెడ్డి
అంశం: రెవెన్యూ సమస్యలు
డిప్యూటీ తహసీల్దార్



సాక్షి: మండలంలో రికార్డుల సవరణ ఎలా జరుగుతోం?

అధికారి: 1 బీలో మరణించిన వారి పేర్లు, రెవెన్యూ రికార్డులలో ఒక వ్యక్తి ఖాతాలో ఎక్కువ సార్లు రికార్డయితే వాటిని తొలగించేందుకు రికార్డులు పరిశీలిస్తున్నాం.

సాక్షి: మండలంలో ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

అధికారి: సాదాబైనామాల కార్యక్రమం నిర్వహించాం. 2వేల680 మంది సభ్యులు దరఖాస్తులు చేసుకోగా 1,800 మంది దరఖాస్తులు పరిష్కారమయ్యాయి. కొన్ని దరఖాస్తులు తిర్కరణకు గురయ్యాయి. మిగతా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

సాక్షి: భూ సమస్యలపై గ్రామాల్లో జరుగుతున్న వివాదాలకు కారణాలేంటి?

అధికారి: పహణీలను కంప్యూటర్‌లో చూసుకోవాలి. తప్పులుంటే నేరుగా రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలి. అనవసరంగా పంచాయితీల పేరిట గొడవలు పెట్టుకోవద్దు.

సాక్షి: భూమి సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే జాప్యం ఎందుకు జరుగుతోంది?

అధికారి: ప్రతి దరఖాస్తు క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, ఆర్ఐలు పరిశీలిస్తున్నారు. మండల స్థాయిలో రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి ?

అధికారి: మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే మాదృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

సాక్షి: రేషన్ సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా?

అధికారి: ప్రతి గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీపై నిరంతరం నిఘా ఉంచుతున్నాం. ప్రతి షాపులో ఈసీఓహెచ్ఎస్ పద్ధతిలో సరుకులు పంపిణీ చేస్తున్నాం.

–చిన్నకోడూరు(సిద్దిపేట)

సాక్షి
సిద్దిపేట | గురువారం | ఆగస్టు | 31 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ PG Diploma in Bio-Informatics (Distance) 2017-18 at OU
→ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC
→ Download NSIC: Accounts Officer Written Exam Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½x10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director, DBS, Hyderabad

B
POs, Clerks
Special

M

1 . man may The Banking Ombudsman reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set up Who among the following the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing can Who among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 d balance As per the latest audited sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt n Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . Priority As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 Currency note Who among the following have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms are Which of the following used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARD the fourth letter in PAN 'P' is the letter denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registration certificate is: The validity of the GST
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in __________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company Net Owned Funds of should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for: R stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15 . NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange Trade of India

16 f the US The present Chairman of Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Sakshi
c) Swadhan d) Shakthi
e) Pradhan


18 rdinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?



మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.

ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

తెలుసా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి


పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



రంగులు వేయండి



పేరుకే పెద్దాస్పత్రి



ఆస్పత్రిలో నిరీక్షిస్తున్న బాలింతలు



హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి

- నో మెడిసిన్.. నో సిరంజీలు
- స్థాయి పెరిగినా మారని తీరు
- మందులకు సంగారెడ్డి.. వ్యాక్సిన్లకు కరీంనగర్
- ఇదీ హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి దుస్థితి

హుస్నాబాద్ :

పేరుకు పెద్దాస్పత్రి. కానీ ఇక్కడ నో మెడిసిన్.. నో సిరంజ్. ఇది హుస్నాబాద్ 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి దుస్థితి. సుమారు రూ.3కోట్లతో నిర్మించిన నూతన భవనం చూడటానికి నిగనిగ లాడుతున్న ఇక్కడి ఆస్పత్రి సేవలు మాత్రం శూన్యం. ఫలితంగా ఆస్పత్రికి వచ్చె బాలింతలు, గర్భిణులు, రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రి స్థాయి పెరిగినా డాక్టర్లు, సిబ్బంది అందుకు తగ్గట్లుగా లేకపోవడంతో నామమాత్రంగానే సేవలు అందిస్తున్నారు. ఈ హాస్పటల్‌ను ఇటీవల మంత్రులు అట్టాహాసంగా ప్రారంభించారు. కానీ రోగులకు అందాల్సిన సేవల గురించి మాత్రం మరిచారు. ఇక్కడ కనీసం ప్రాథమిక చికిత్సకు కావాల్సిన మందులు, సూదులు కూడా లేకపోవడం గమనార్హం. ఆస్పత్రిలో పర్యవేక్షణ కొరవడటంతో ఉన్న సిబ్బంది ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అందుకు బుధవారం బాలింతలు పడిన ఇబ్బందులే నిదర్శనం.

ఎంఆర్ టీకాలకు సిరంజీలు కరువు

ప్రభుత్వం కొత్తగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించింది. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలల్లోని 18,750 మంది పిల్లలకు టీకాలు వేయాల్సిన లక్ష్యం ఉంది. ఇప్పటి వరకు కేవలం 1100 మందికి మాత్రమే టీకా వేశారు. టీకా వేసేందుకు సూదులు లేకపోవడంతో కార్యక్రమం నిలిచిపోయింది. ఈ విషయంపై వైద్య సిబ్బందిని నిలదీస్తే ఆస్పత్రిలో ఎంఆర్ టీకా వేసే అనుమతి లేదని, మీ వాడలల్లో ఉన్న అంగన్‌వాడీకి వెళ్లి టీకా వేయించుకోవాలని చెబుతున్నారు.

దొరకని ఐపీవీ వ్యాక్సిన్

ఆస్పత్రిలో 15 రోజుల నుంచి ఐపీవీ (ఇనాక్టివేటర్ పోలీయో వైరస్) వ్యాక్సిన్ లేకపోవడంతో పసి బిడ్డ తల్లులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాల పునర్విభజన ల నేపథ్యంలో హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలుపడంతో మందులు, వ్యాక్సిన్ల కోసం వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ విభజన కాకపోవడంతో ఆస్పత్రికి సంబందించిన ఇండెంట్స్‌ను సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలకు పంపించాల్సి వస్తుందని సిబ్బంది వాపోతున్నారు. మందుల కోసం సంగారెడ్డి నుంచి, వ్యాక్సిన్ కరీంనగర్ జిల్లాలోని సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి తెచ్చుకుంటున్నట్లు చెబుతున్నారు. సంగారెడ్డి నుంచి మందులు తేవాలంటే ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాస్పత్రి నిర్వాహణ తీరుపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

బాలింతల అవస్థలు

ప్రతి బుధవారం ఆస్పత్రిలో చంటి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. పోలీయోకు ఇందులో భాగంగా ఈ వారం కూడా ఆస్పత్రికి పసి బిడ్డలతో బాలింతలు వచ్చారు. ఉదయం 9 గంటలకు టీకా వేసే కార్యక్రమం చేపట్టాల్సి ఉండగా, 11 గంటలు దాటినా సిబ్బంది రాలేదు. అప్పటి వరకు బాలింతలు తమ బిడ్డను ఎత్తుకొని నిరిక్షించాల్సిన దుస్థితి. కనీసం కూర్చోవడానికి బెంచీల సదుపాయం లేకపోవడంతో గంటల తరబడాల్సిన పరిస్థితి. టీకా వేయాల్సిన ఏఎన్‌ఎం సెలవులో ఉందని, సమయానికి కూడా తెలియలేదు. 11 గంటల తర్వాత వచ్చిన ఏఎన్‌ఎం ఆస్పత్రిలో ఐవీపీ వ్యాక్సిన్ లేదని, ఎంఆర్ టీకా ఇక్కడ వేసే రూల్ లేదని, వేయాలనుకున్న వాటికి సంబంధించిన సిరంజీలు లేవని చెప్పడంతో బాలింతలు, ఎంఆర్ టీకా కోసం వచ్చిన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట) : బాలింతలు, గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే నవజాత శిశువుల సంరక్షణపై అవగహన కార్యాక్రమాన్ని బాలవికాస స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం స్దానిక పీఆర్టీయూ భవనంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు . నవజాత శిశువులకు అందించవలసిన ముర్రిపాల అవశ్యకతను తెలిపారు. సమావేశంలో 170 మంది బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు. వారికి ఒక్కొక్కరికి రూ.500 విలువ గల ప్రోటిన్ బాక్స్‌లను, పండ్ల ను అందించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంవీసీ కోఆర్డినేటర్ థెరిసా, సిద్దిపేట కోఆర్డినేటర్ శౌరిలు, సుజాత, శంకర్, రాజశేఖర్, రాజు, శ్రవణ్, ఎఎన్‌ఎం శోభ పాల్గొన్నారు.

భూసర్వేతో మంచి ఫలితాలు

జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వం చేపట్టిన భూసర్వేతో మంచి ఫలితాలు వచ్చాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 80 శాతం భూసర్వే సమర్థవంతంగా చేపట్టారన్నారు. వంద శాతం పూర్తి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు పెట్టుబడి కింద ఎకరాకు రూ.4 వేలు అందించడానికి ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. అందుకు వ్యసాయ అధికారులు పంట సాగుపై సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు పాల్గొన్నారు.

నాచగిరి హుండీ ఆదాయం రూ. 13.89 లక్షలు



హుండీ సొమ్ము లెక్కిస్తున్న అధికారులు

వర్గల్(గజ్వేల్): జిల్లాలో సుప్రసిద్ధ క్షేత్రమైన నాచారం గుట్ట శ్రీలక్ష్మీ నృసింహక్షేత్రంలో బుధవారం హుండీ సొమ్మును లెక్కించారు. ఉదయం 10 గంటలకు ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టాల యాదగిరి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శివరాజ్, ఈఓ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో క్షేత్రంలోని వివిధ హుండీల తాళాలు తెరిచారు. ఆలయ ముఖ మండపంలో స్వామి వారి ఎదురుగా భక్తులు సమర్పించిన సొమ్మును పోశారు. ఉదయం నుంచి సాయంత్రం కొనసాగిన హుండీ సొమ్ము లెక్కింపులో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. గడచిన 102 రోజుల్లో నాచగిరి క్షేత్రానికి హుండీ ద్వారా రూ. 13,89,254 ఆదాయం సమకూరిందని ఆలయ చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

సిద్దిపేట జోన్: ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డా.ముఖర్జీ అన్నారు. బుధవారం సిద్దిపేటలో మాదాపూర్ మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అసోసియేషన్ వైద్యులు ముఖర్జీని సన్మానించారు. గత పదేళ్లుగా సిద్దిపేట ప్రాంత వాసులకు గుండె సంబంధిత వ్యాధులపై సేవలు అందిస్తున్న ముఖర్జీనీ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాంమోహన్, ప్రధాన కార్యదర్శి బీమేశ్‌లతో పాటు మ్యాక్స్‌క్యూర్ ప్రతినిధులు డా. శ్రీకాంత్‌రెడ్డి, రంగారావు, సతీశ్, చారిలు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

సిద్దిపేట జోన్ : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 2017–18 సంవత్సర ఎస్సీలకు సంబంధించిన నిరుద్యోగ యువత రుణాల ఇంటర్వ్యూకు బుధవారం విశేష స్పందన లభించింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమణాచారి ఆధ్వర్యంలో బ్యాంకర్ల కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. పట్టణానికి చెందిన 361 మంది నిరుద్యోగ యువతి, యువకులు వివిధ వ్యాపారాల నిర్వహణకుగాను చేసుకున్న దరఖాస్తులను బ్యాంకు అధికారులు పరిశీలించారు. సంబంధిత పత్రాలను స్వీకరించారు. ఇంటర్వ్యూలో ఐఓబీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు అధికారులతో పాటు మెప్మా అధికారులు మోహన్, వైదేహీ, సాయికృష్ణ, కిష్టయ్య, లావణ్య, రాజేశ్, హన్మంతారెడ్డి, బాలకిషన్, మహేష్‌లు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



దుబ్బాక : సరిగ్గా 50 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు.. వారు చదువుకున్న బడిని, గురువులను, చిన్ననాటి బాసలను గుర్తు చేసుకుంటూ సుదూర ప్రాంతాల నుంచి నేడు కలుసుకోవడం అపూర్వ సమ్మేళనమే. దుబ్బాక మండల పరిధిలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1967–68 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం కలుసుకుని తమ యోగక్షేమాలను, జీవిత సంఘటనలను అప్యాయంగా పంచుకున్నారు. చిన్ననాటి స్మృతులను తలుసుకుంటూ సంబరపడ్డారు. ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఎంఈఓ వెంకటయ్య, పాఠశాల హెచ్‌ఎం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

హలో సాక్షి..

సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి 95055 07605

సాక్షి సిద్దిపేట

గురువారం । ఆగస్టు । 31 । 2017

మన సిద్దిపేట





సిద్దిపేట కమాన్: సిద్దిపేటలోని అంబేద్కర్ నగర్‌లో 15 రోజులుగా ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఈ దారిలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ఈ రోడ్డుపై నడిచేదెలా?



రోడ్డు పక్కనే నిలిచిన మురుగునీరు

- అధ్వానంగా పారిశుద్ధ్యం
- మౌలిక సదుపాయాలు లేక అవస్థలు
- మహాశక్తినగర్ కాలనీ వాసుల ఆందోళన
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



చిన్న వర్షానికే రోడ్డంతా బురద


సిద్దిపేటఅర్బన్:

అభివృద్ధిలో అగ్రగామిగా ఉందని ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్నా సిద్దిపేట పట్టణంలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని మహాశక్తినగర్‌లో రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షాలకే మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. చెత్తాచెదారం నిండిపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దోమల బెడద ఎక్కువవుతోంది. అనారోగ్య సమస్యలూ పొంచి ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ కాలనీ పరిస్థితిపై మంత్రి హరీశ్‌రావు స్పందించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

మౌలిక వసతుల లేమి

పట్టణంలోని మహాశక్తినగర్‌లో కొన్నేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేక కాలనీవాసులు అవస్థతలు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరంతా రోడ్లపైకి చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అడుగు బయటపెట్టలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

డ్రైనేజీ నిర్మించాలి



మా కాలనీలో డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైకి చేరుతోంది. దాంతో దోమలు కూడా వ్యాప్తి చెందుతున్నాయి. రోగాల బారిన పడుతున్నాం. రాత్రి సమయంలో ఇంట్లో ఉండలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలి.

–ఎల్లయ్య, మహాశక్తినగర్

అధికారులకు పట్టింపు లేదు



మహాశక్తినగర్ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు లేక తీవ్ర అవస్థతలు పడుతున్నాం. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మంత్రి హరీశ్‌రావు మా కాలనీ బాధలను గుర్తించి ఆదుకోవాలి. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

– శ్రీను, కాలనీవాసి

న్యూస్ బాక్స్

అదనపు బస్సులకోసం వినతి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లికి అదనపు బస్సులు నడిపించాలని యాదవ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గందమాల కనకయ్య కోరారు. ఈమేరకు బుధవారం సిద్దిపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. బస్సులు సరిపడా లేక విద్యార్థులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతర సమయంలో బస్సులతో లక్షల ఆదాయం సమకూరుతున్నా మిగతా సమయంలో బస్సు నడిపించడం లేదన్నారు. ఆలయం వరకే బస్సులు ఉండడంతో విద్యార్థులు రోజూ కిలోమీటర్ నడవాల్సి వస్తోందని, ఊర్లోకి వచ్చే ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరు

తపస్ జిల్లా కార్యదర్శి గోపాల్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా కార్యదర్శి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఆందోళనలు చేస్తామన్నారు. సీపీఎస్ విధానం ఉపాధ్యాయులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం సామూహిక సెలవులతో నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవదాసు, మహదేవ్‌రాజు, అర్జున్, రాజు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

నంగునూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు రవి, లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం నంగునూరులో విలేకరులతో మట్లాడుతూ గురువారం కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు అందిస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం మొండి వైఖరి వీడి పాపింఛన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

టీపీబీఓ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

సిద్దిపేట జోన్: మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ మున్సిపల్ టీపీబీఓ హబీబున్నీసాపై విధించిన సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందించారు. పట్టణంలో మూడంతస్తుల భవన నిర్మాణాన్ని ఆపడంలో టౌన్ ప్లానింగ్ అధికారి విఫలమైతే కలెక్టర్ ఆమెను సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. నాయకులు ప్రభాకర్‌వర్మ, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు వహీద్ ఖాన్, ఖలీమొద్దిన్, అత్తు, చాంద్‌పాషా, అరీఫ్, వాహెబ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ఇంకెప్పుడు?

చేర్యాల(సిద్దిపేట): జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దత్తత గ్రామమైన చేర్యాలలో అబివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ముస్త్యాల గణేశ్ కోరారు.పెద్దచెరువు సుందరీకరణ, బాలుర ఉన్నత పాఠశాల, రైతు బజార్ నిర్మాణాలకు నిధులు మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే పనులు ప్రారంభించిన చేపల మార్కెట్ నిర్మాణం నేటికీ మొదలు కాకపోవడం దారుణమన్నారు. సమావేశంలో నాయకులు భూమ య్య, స్వామి, మాజిద్, దామోదర్, మల్లయ్య, శ్రీనివాస్, నాగరాజు, సిద్దులు, శ్రీనివాస్, సురేందర్, వెంకటేశ్, మహేశ్, బాలరాజు పాల్గొన్నారు.

కాలనీ రక్షణకు డిమాండ్

సిద్దిపేట జోన్: పట్టణంలోని న్యూ అంబేద్కర్ కాలనీ నిర్మాణానికి అనుమతులిచ్చి అడ్డంకులను తొలగించాలని కోరుతూ బుధవారం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గ్యాదరి రవి మాట్లాడుతూ నిరుపేద దళితులకు పంపిణీ చేసిన స్థలాల్లో నిర్మాణాలు చేపడితే అక్రమ నిర్మాణాలంటూ కూల్చేయడం తగదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూములకు రక్షణ కల్పించి మౌలిక వసతులు కల్పించాలన్నారు. టీపీఓ, వీఆర్వో, వీఆర్‌ఏలపై సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల కృష్ణ, వెంకటస్వామి, జగన్, దాసరి రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పిచ్చి మొక్కలు తొలగించరా?



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూ రు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ లో రోడ్డుపక్కనే పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డును కమ్మేశాయి. రోడ్డు వెంట వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిచ్చి మొక్కలతో కూడిన పొదలతో విష పురుగు ల బారిన పడే ప్రమాదముంది. వాటర్ ట్యాంకు చుట్టూ చెట్లు కమ్మేయడంతో ట్యాంకు వృథాగా మిగిలింది. అధికారులు స్పందిస్తే కా లనీ ప్రజల ఇబ్బందులు తొలగుతాయి.

–దండ్ల సుధాకర్, చిన్నకోడూరు

మన సిద్దిపేట
సాక్షి సిద్దిపేట
గురువారం | ఆగస్టు | 31 | 2017

వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీనాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

అర్జున్ రెడ్డి
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ

బీజేపీ మజ్దూర్ సెల్ పట్టణ కన్వీనర్‌గా శ్రీనివాస్

సిద్దిపేటఅర్బన్: బీజేపీ మజ్దూర్ సెల్ సిద్దిపేట పట్టణ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన మోత్కు శ్రీనివాస్‌ను నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి నియామక పత్రం అందించారు. తన నియామకంపై శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్, నాయకులు రాంచందర్‌రెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


'రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం'

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎకరాకు రూ. నాలుగు వేల పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని డీసీసీ కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి రైతులపై ప్రేమ ఉంటే ఎకరానికి రూ. 4 వేలు ఈ ఏడా ది నుంచే ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఏడాది తర్వాత ఎన్నికల సమయంలో మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మాయమాటలతో గద్దెనెక్కిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిలువునా దగా చేసిందన్నారు. నాలుగు విడతలుగా చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోయిందని విమర్శించారు. నిర్వాసితులకు వేర్వేరు పరిహారాలు చెల్లిస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, నరేశ్, రాజు, మహేందర్ తదితరులు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రతి ఇంటి ఎదుట మొక్క నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలని జెడ్పీటీసీ నమూండ్ల కమల అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా, పొలం గట్లపై మొక్కలు నాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు మూర్తి బాల్‌రెడ్డి, కీసరి పాపయ్య, ఎంపీడీఓ జాఫర్ ఖాన్, ఏపీఓ మల్లేశం పాల్గొన్నారు.





వైభవంగా నవరాత్రులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వినాయక నవరాత్రోత్సవాలు సిద్దిపేట పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. విశేషంగా అలంకరించిన మండపాల్లో గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. సాయంత్రం వేళ పలు మండపాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. వివిధ రూపాల్లో విఘ్నేశ్వరుడు కొలువుదీరాడు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నట్లు సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 75మందికి కళ్యాణలక్ష్మి కింద రూ.40లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదింటి బిడ్డల వివాహాలకు 75వేల రూపాయలను అందించడమే కాకుండా ప్రభుత్వాస్పత్రిలో జరిగే ప్రసవాలకు రూ.13వేలు, కేసీఆర్ కిట్లను అందిస్తున్నామని వివరించారు. ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందిస్తోందన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి గెజిటెడ్ సంతకం కోసం లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూడాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు సూచించారు. జెడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీలు కవిత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్టు అందజేత



బెజ్జంకిలో కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న రసమయి

బెజ్జంకి ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం జరిగిన కోంపెల్లి మేఘనకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం కేసీఆర్ కిట్టును అందించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గ దామోదర్, వైద్యాధికారి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

బెజ్జంకిలోని కలింగ, పాపన్నపల్లె యువజన సంఘాల నుంచి వంద మంది సభ్యులు బుధవారం సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు.

'గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం'

చేర్యాల(సిద్దిపేట): గ్రామాల్లో గుడుంబా విక్రయాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎక్సైజ్ సీఐ రమేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గుడుంబా విక్రేతలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాలలో 19, మద్దూరు 8, కొమురవెల్లి 3, కొండపాకలో 3 చొప్పున 33 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. మిగతా వారికీ ప్రోత్సాహకం అందుతుందన్నారు.

నేడు మంత్రి హరీశ్‌రావు పర్యటన

నంగునూరు(సిద్దిపేట): భారీ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు మండలంలో పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభిస్తారని ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ముండ్రాయి, నర్మేట, అప్పలాయిచెర్వు, మైసంపేట గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పనులకు శంకుస్థాపన, రెడ్డి సంఘం, శాలివాహన సంఘం భవనం, ముదిరాజ్ భవనం, సీసీ రోడ్డు నిర్మాణం, పంచాయతీ, అంగన్‌వాడీ, అదనపు తరగతి గదుల భవనాలకు భూమిపూజ చేయనున్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జగదీశ్వర్ గుప్త

సిద్దిపేట టౌన్: నవరాత్రోత్సవాల సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్త పట్టణంలోని విక్టరీ చౌరాస్తాలో మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి సన్నిధిలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట యువజన విభాగం నాయకులు మేదరి విజయ్, నారాయణ, రాజలింగం, రాజశేఖర్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

కొమురవెల్లి(సిద్దిపేట): టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఐనాపూర్ సర్పంచ్ పబ్బోజు విజయేందర్ అన్నారు. మండలంలోని ఐనాపూర్‌లో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, రాజు, నర్సింహులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

రేపు సర్వసభ్య సమావేశం

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జాఫర్‌ఖాన్ తెలిపారు. ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

సిద్దిపేట రూరల్: ఎస్సీ కార్పొరేషన్ రుణం కోసం దరఖాస్తు చేసుకున్నవారికి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. దరఖాస్తుదారులు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హాజరు కావాలని ఎంపీడీఓ సమ్మిరెడ్డి తెలిపారు.

టీపీటీఎఫ్ నూతన కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ఉన్నత పాఠశాలలో బుధవారం టీపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా మనుపాటి బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా కనుకయ్య, ఉపాధ్యక్షులుగా సీహెచ్. విజయ్, కార్యదర్శిగా నాగభూషణం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రఘునందనాచారి, శివాజి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రాజిరెడ్డి
అంశం: రెవెన్యూ సమస్యలు
డిప్యూటీ తహసీల్దార్



సాక్షి: మండలంలో రికార్డుల సవరణ ఎలా జరుగుతోం?

అధికారి: 1 బీలో మరణించిన వారి పేర్లు, రెవెన్యూ రికార్డులలో ఒక వ్యక్తి ఖాతాలో ఎక్కువ సార్లు రికార్డయితే వాటిని తొలగించేందుకు రికార్డులు పరిశీలిస్తున్నాం.

సాక్షి: మండలంలో ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

అధికారి: సాదాబైనామాల కార్యక్రమం నిర్వహించాం. 2వేల680 మంది సభ్యులు దరఖాస్తులు చేసుకోగా 1,800 మంది దరఖాస్తులు పరిష్కారమయ్యాయి. కొన్ని దరఖాస్తులు తిర్కరణకు గురయ్యాయి. మిగతా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

సాక్షి: భూ సమస్యలపై గ్రామాల్లో జరుగుతున్న వివాదాలకు కారణాలేంటి?

అధికారి: పహణీలను కంప్యూటర్‌లో చూసుకోవాలి. తప్పులుంటే నేరుగా రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలి. అనవసరంగా పంచాయితీల పేరిట గొడవలు పెట్టుకోవద్దు.

సాక్షి: భూమి సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే జాప్యం ఎందుకు జరుగుతోంది?

అధికారి: ప్రతి దరఖాస్తు క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, ఆర్ఐలు పరిశీలిస్తున్నారు. మండల స్థాయిలో రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి ?

అధికారి: మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే మాదృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

సాక్షి: రేషన్ సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా?

అధికారి: ప్రతి గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీపై నిరంతరం నిఘా ఉంచుతున్నాం. ప్రతి షాపులో ఈసీఓహెచ్‌ఎస్ పద్ధతిలో సరుకులు పంపిణీ చేస్తున్నాం.

–చిన్నకోడూరు(సిద్దిపేట)



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



దుబ్బాకరూరల్(దుబ్బాక):మండలంలోని పెద్దగుండవెల్లిలో చెరువు కట్టపై గ్రామానికి వెళ్లే దారి పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. రోడ్డు పక్కన ఉండడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి పశువులు మృతి చెందుతున్నాయి. రాత్రివేళల్లో ప్రయాణికులు అటు వైపు వెళ్లాలంటేనే జంకుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

అధ్వానం

- తిప్పలు పడుతున్న గ్రామస్తులు
- పగిలిన నీటి పైపులైన్లు
- రోగాల బారిన పడుతున్న జనం
- బిక్కుబిక్కుమంటున్న జనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు



చెత్తతో నిండిన మురుగు కాల్వలు

పెద్దమాసాన్‌పల్లిలో మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు, పాలకులు నిమ్మకు నీరెత్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వాన పడితే చాలు రోడ్లన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. పాత మోరీలతో ప్రజలు విసిగి వేసారి పోయారు. మురుగు ఇళ్లముందరకి వచ్చి చేరుతుంది. అంతేగాకుండా మిషన్ భగీరథ పైపులు పగిలి తాగునీటి కోసం తిప్పలు పడాల్సి వస్తోంది. పలుమార్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.

–తొగుట(దుబ్బాక)

తొగుట(దుబ్బాక):మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామం సమస్యలకు నిలయంగా తయారైంది. పారిశుద్ధ్య పనులు చేపట్టక పోవడంతో వీధులు మురుగు కూపాలుగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన మురుగు కాల్వలు కూలిపోయి చెత్త చెదారంతో నిండిపోయింది. దీంతో మురుగు నీరు రోడ్ల పైనే పారుతుంది. నిత్యం అందుబాటులో ఉండే సర్పంచ్ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలున్నాయి.

పేరుకుపోయిన చెత్త చెదారం..

మురుగు కాల్వలు శుభ్ర చేయక పోవడంతో చెత్త చెదారం పేరుకుపోయి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమలతో ప్రజలు విష జ్వరాల భారిన పడుతున్నారు.డ్వాక్రా మహిళా భవనం సమీపంలో మురుగు కాల్వల్లో మురుగుతో ఇళ్లలోకి చేరి తేమ ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా గోడలు నిమ్ము పట్టి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెకొంది.

మంచినీటికి తిప్పలు..

మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామంలో పైపులైన్ నిర్మించారు. కొన్ని చోట్ల భూమిపైనే పైప్‌లు వేసి వదిలేశారు. వీధుల్లో తిరిగే వాహనాలతో పైప్‌లైన్ పాడై మంచినీరు సరిగా సరఫరా కావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ 25 లక్షలు మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేక తిప్పలు పడుతుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి త్వరితగతిన అభివృద్ధి పనులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇళ్లలోకి తేమ వస్తోంది..



ఇంటి పక్కన ఉన్న మురుగు కాల్వ శుభ్రంచేయకపోవడంతో మురుగునిలిచి ఇళ్లల్లోకి తేమ వస్తోంది. తేమ కారణం గా ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి. గోడలకు నిమ్ముచేరి కూలిపోయేలా ఉన్నాయి. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

–కమ్మరి ఎల్లేశం, పెద్ద మాసాన్‌పల్లి

ఇంటిముందే మురుగు..



మోరీల్లో చెత్త పేరుకుపోయి మురుగంతా ఇంటి ముందుకు చేరుతోంది. పగలు రాత్రి దోమలు ఇళ్లల్లోకి వస్తున్నాయి. దీంతతో ఇళ్లల్లో ఉండలేక పోతున్నాం. అధికారులు స్పందించి మురుగు కల్వలు శుభ్రం చేయాలి.

–గుమ్మడిదల పెద్ద నర్సవ్వ, పెద్ద మాసాన్‌పల్లి

న్యూస్ బాక్స్

స్త్రీ నిధి రుణాల కోసం ప్రతిపాదనలు

మిరుదొడ్డి(దుబ్బాక): వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను స్త్రీ నిధుల మంజూరు కోసం బుధవారం మిరుదొడ్డిలోని ఐకేపీ భవనంలో ప్రతిపాదనల కోసం కసరత్తులు నిర్వహించారు. ప్రతిపాదనల వివరాల జాబితాలను స్త్రీ నిధి జనరల్ మేనేజర్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రవి, రాజు, అశోక్, మారుతి, మాదార్ సాబ్, ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి, ఏరియా కోఆర్డినేటర్లుమధుసూదన్,సీసీలు,వీఓఏలు ఉన్నారు.

యువకుడి మృతితో విషాదం

రాయపోలు(దుబ్బాక):మండల కేంద్రం రాయపోలులో ఓ యువకుడు ఆకస్మికంగా మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల కథనం మేరకు రాయపోలుకు చెందిన దుడుక సంతోష్(33) మంగళవారం రాత్రి తన ద్విచక్రవాహనంపై వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. కాగా మార్గమధ్యలో ద్విచక్రవాహనం ఆగిపోయింది. దాన్ని తోచుకుని వస్తుండగానే కుప్పకూలిపోయాడు. అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య లావణ్యతో పాటు మూడేళ్ల కొడుకు కార్తీక్, ఏడాది కూతురు ఉన్నారు. సంతోష్ మృతితో ఆ కుటుంబం వీధిన పడిందని స్థానికులు ఆవేధన వ్యక్తం చేశారు.

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

దుబ్బాకరూరల్(దుబ్బాక):నియోజకవర్గ అభివృద్ధి కోసం సర్కారు ఎంతగానో కృషి చేస్తుందని నగర పంచాయతీ ఉపాధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్ తెలిపారు. దుబ్బాక నగరపంచాయతీ పరిధి దుంపలపల్లిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన బంగారు తెలంగాణకు బాటలు వేస్తుందన్నారు.ఎమ్మెల్యే రామలింగారెడ్డి, మంత్రి హరీశ్‌రావు కృషితో నియోజకవర్గం అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అధికం వెంకటస్వామిగౌడ్, రవిగౌడ్, శ్రీకాంత్, బాబు, రాజు, శేషుకుమార్, కె.రాజు, యాదగిరి, లక్ష్మణ్, రాజేందర్, హరీశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేటలో ప్రతి గురువారం కూరగాయల సంత జరుగుతుంది. సంతకు మండలంలోని ప్రజలు తరలి వస్తారు. అదే విధంగా ఇతర మండలాలు. జిల్లాలకు చెందిన ప్రజలు, రైతులు సంతకు వచ్చి కొంటారు.

రుణాల మంజూరులో నిర్లక్ష్యం వీడండి



మాట్లాడుతున్న శంకర్

మిరుదొడ్డి(దుబ్బాక): ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరులో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యరద్శి పెద్దలింగన్నగారి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మిరుదొడ్డిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసినప్పటికి అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు.జిల్లాలో 2015–16 ఆర్థిక సంవత్సరానికి 1074 మందికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరైనప్పటికి నెలలు గడుస్తున్నా 114 మంది లబ్ధిదారులకు రుణాలు అందడం లేదని మండిపడ్డారు. 2016–17 ఆర్థిక సంవత్సరానికి 862 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు కాగా నేటికి 468 మంది లబ్ధిదారులకు మాత్రమే గ్రౌండింగ్ అయ్యిందన్నారు. మిగిలిన 394 మంది లబ్ధిదారులకు అతిలేదు గతి లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బ్యాంకు అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు దాసరి ఏగొండ స్వామి, ముత్యాల భూపాల్, సూకూరి ప్రవీణ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వర్షంతో పంటలకు జీవం



దుబ్బాకరూరల్(దుబ్బాక):ఇటీవల కురిసిన వర్షం పంటలకు జీవం పోసినట్లైంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండ్రు. మొక్కజొన్న, పత్తి, కంది, పెసర, బబ్బెర పంటలు పచ్చపడ్డయి. రైతులంతా పంటసేలల్లో బిజీగా పనులు చేసుకుంటుండ్రు. కొంత మంది రైతులు పంట సేలకు ఎరువులు ఎస్తుండ్రు. వర్షం పడడంతో వరి పొలాల్లో నీళ్లు నిలిచాయి. రైతులు వరి పొలాలను సాగు చేస్తుండ్రు.

–జి.రవి, రైతు



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

కులవృత్తులకు జీవం పోస్తున్న కేసీఆర్

తొగుట(దుబ్బాక):చేతివృత్తుల వారు ఉపాధికోసం వలసలు వెళ్లకుండా స్థానికంగా ఉపాధి కల్పించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ గంట రేణుక రవీందర్ తెలిపారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట శివారులో బుధవారం ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడుకుని ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించాలని గౌడ సంఘానికి సూచించారు.పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ రాజిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేటలో 5 ఎకరాల్లో ఈత మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర అనిత, ఉప సర్పంచ్ ఫరీద్, గౌడ సంఘం నాయకులు నర్సింలుగౌడ్, మల్లాగౌడ్, నాగభూషనం, రాజయ్య, రామస్వామి, జయరాములు, రాజాగౌడ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శామంతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న నీరు

దుబ్బాకరూరల్(దుబ్బాక):మండలంలోని హబ్సిపూర్‌లో మంచి నీటి ట్యాంక్ వృథాగా ఉంది. ఇంతకు ముందు బోర్ బావి నుంచి వచ్చే నీటిని అందులో పట్టేవారు. గత కొన్ని రోజుల నుంచి ట్యాంక్‌లో పట్టడం లేదు. బోర్ పైపును కింద వేయడం వల్ల నీరంతా వృథాగా పోతోంది. దీంతో తాగు నీటి ట్యాంక్ వృథాగా ఉంది. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని, వృథాగా పోతున్న నీటిపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక టౌన్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల్లో దుబ్బాక నియోజక వర్గం రాష్ట్రంలోనే టాప్‌గా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లతో న్యాయం చేస్తానన్నారు. సంక్షేమ పథకాల అమల్లో ఏ మాత్రం అక్రమాలకు తావివ్వబోమని, అటువంటివేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రాయపోలు(దుబ్బాక):నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరింత వేగవతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని తన అధికారిక నివాసంలో బుధవారం ఉదయం నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ శాఖ అధికారులను పిలిపించుకుని పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దుబ్బాక డీఈఈ భరత్‌రాజ్, ఆయా మండలాల ఏఈలు ప్రసాదరావు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు సమీక్షకు హాజరు కాగా.. నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం, ఇప్పటి వరకు మంజూరైన నిధులు, పనులు ఎంతమేరకు చేపట్టారో ఆరాతీశారు. ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులకు ఎస్టిమేట్‌లు సిద్ధం చేయాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అంతర్గత రోడ్ల నిర్మాణాలను నిధులు మంజూరయ్యాయని, గ్రామాల వారిగా అవసరమైన చోట ప్రతిపాధనలు రూపొందించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు దౌల్తాబాద్ టీఆర్ఎస్ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

Zone Guide

నేడు ప్రిన్సిపాల్ పదవీ విరమణ

దుబ్బాక టౌన్:రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరమల్లి శివరాజయ్య నేడు(గురువారం) పదవీ విరమణ చేయనున్నట్లు కళాశాల అధ్యాపక బృందం తెలిపింది. మధ్యాహ్నం 12 గంటలకు కళాశాల ఆవరణలో జరిగే పదవీ విరమణ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, డీఐఈఓ నాగముణి కుమార్, ప్రిన్సిపాల్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు అంజన్‌గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పదవీ విరమణ కార్యక్రమానికి విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది హాజరు కావాలని కోరారు.

నేడు దౌల్తాబాద్‌లో ఎమ్మెల్యే పర్యటన

రాయపోలు(దుబ్బాక):దౌల్తాబాద్ మండలంలో ఈ నెల 31న ఎమ్మెల్యే రామలింగారెడ్డి పర్యటిస్తున్నట్లు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని గాజులపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం దౌల్తాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని టీఆర్ఎస్ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఇంటర్వ్యూ




ముక్కపల్లి శ్రీనివాస్
అంశం : గ్రామాభివృద్ధి
పద్మనాభునిపల్లి సర్పంచ్

ప్రశ్న:మీ గ్రామాల్లో హరిత హారంలో ఎన్ని మొక్కలు నాటారు?
జవాబు:హరితహారంలో 1000 వరకు వివిధ రకాల మొక్కలు నాటాం.
ప్రశ్న:మీగ్రామం ఇంతకు ముందుకు ఏగ్రామ పంచాయతీ పరిధిలో ఉండేదా?
జవాబు:మాగ్రామం మొదటి నుంచి గ్రామ పంచాయతీయే
ప్రశ్న:గ్రామంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు?
జవాబు:మాగ్రామంలో 900 మంది ఓటర్లు ఉన్నారు.
ప్రశ్న:గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి?
జవాబు:మొత్తం 320 కుటుంబాలు ఉన్నాయి.
ప్రశ్న:మీ గ్రామంలో ఎంత మంది జనాభా ఉన్నారు?
జవాబు:మా గ్రామంలో 1500లకు పైగా జనాభా ఉన్నారు.
ప్రశ్న:మీ గ్రామంలో ఎన్ని కులాలకు చెందినవారు ఉన్నారు?
జవాబు:మా గ్రామంలో మాల, మాదిగ, రెడ్డి, బ్రహ్మణులు, కొమట్లు, ముదిరాజ్‌లు, గౌడ్స్, గొల్లకుర్మలు, పద్మశాలిలు, చాకలి, ముస్లిం కులాలకు చెందిన వారు ఉన్నారు.
ప్రశ్న:మీ గ్రామంలో సీసీ రోడ్లు పూర్తి అయ్యాయా?
జవాబు:ఎమ్మెల్యే రామలింగారెడ్డి సహకారంతో మాగ్రామం అభివృద్ధిలో దూసుకు పోతుం ది.
ప్రశ్న:మీగ్రామానికి మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చారా?
జవాబు:మాగ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చాం.
ప్రశ్న:మీగ్రామంలో మిషన్‌కాకతీమ పథకం ద్వారా చెరువులు అభివృద్ధి చెందాయా?
జవాబు:మా గ్రామంలో మిషన్‌కాకతీయ పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేశాం.

–దుబ్బాకరూరల్

గణపతి బప్పా మోరియా


దుబ్బాక: వానరసేన యూత్ ఆధ్వర్యంలో..


తొగుట:ఆకర్షణీయంగా బొజ్జగణపయ్య


దుబ్బాక: చెల్లాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


దుబ్బాక: అన్నదానం చేస్తున్న భక్తులు

రేపు టీపీయూఎస్ ధర్నా

దుబ్బాక:కాంట్రిబూషన్ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు టీపీయూఎస్ మండల అధ్యక్షులు పెంటం కుమార స్వామి తెలిపారు. బుధవారం దుబ్బాకలో టీపీయూఎస్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం ఉంటుందని, ఉపాధ్యాయులందరూ హాజరువావాలని చెప్పారు.

సామూహిక సెలవుకు మద్దతు

మిరుదొడ్డి(దుబ్బాక): కాంట్రిబూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన ఉపాధ్యాయులు తలపెట్టిన సామూహిక సెలవుకు మద్దతునిస్తున్నట్లు పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు స్వర్గం రవీందర్ స్పష్టం చేశారు. బుధవారం మరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ... సీపీఎస్‌ను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవులు పెట్టి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కొత్త రాజిరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లేష్, సంతోష్‌రెడ్డి, రామ్మోహన్, కనకారెడ్డి, మంజుల, పద్మ, సుమిత్ర, అరుణ, నాగమణి, పద్మ, రాజమణి, స్వర్ణలత, జ్యోతి, అపర్ణ, గంగాభగీరథి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

రాయపోలు(దుబ్బాక):సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబరు 1న చేపట్టిన పెన్షన్ విద్రోహదినాన్ని ఉపాధ్యాయులంతా మూకుమ్మడి సెలవులతో విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, దౌల్తాబాద్, రాయపోలు మండలాల ఇన్‌చార్జి ఎస్.సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వలీ అహ్మద్, కనకయ్య, భాస్కర్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

తొగుట(దుబ్బాక):సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వెంకట్రావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సామూహిక సెలవు ప్రకటించారు. ఈ మేరకు వారు బుధవారం ప్రధానోపాధ్యాయుడు మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పన్యాల జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు సీపీఎస్ విధానంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, రాజు, నరేష్, నర్సింగరావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.





గజ్వేల్‌రూరల్ : చెట్ల కొమ్మలను తాకుతూ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. వర్షాలు, గాలులకు విద్యుత్ తీగలు కొమ్మలకు తగిలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. నగర పంచాయతీ పరిధిలోని గుండన్నపల్లి వద్ద రాజీవ్ రహదారి పక్కన న్యూరన్ వే 9 హోటల్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకుతున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

పట్టించుకోరూ..

మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన భవనాలు నిర్మించి, పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా నేటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. కొత్త భవనాలు కట్టినా పాత విధానాలే అమలవుతున్నాయి. దీంతో అటు అధికారులు, ఇటు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనాలను చూసి మురుసుడేనని ప్రజలు పెదవి విరుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో భవనాలు నిర్మించి నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో మహిళలు నిరాశ చెందుతున్నారు. దీంతో భవనాలు నిర్మించినా ప్రయోజనం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. భవనాలను ఇప్పటికైనా వినియోగంలోకి తేవాలని జనం కోరుతున్నారు



బస్వాపూర్‌లో ప్రారంభానికి నోచుకోని మహిళా భవనం

- ఏళ్లు గడుస్తున్నా ప్రారంభించని భవనాలు ఎన్నో..
- అధికారుల్లో కొరవడిన పర్యవేక్షణ

జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా అధికారులు 'మన ఊరు మన ప్రణాళిక' లను తయారు చేశారు. ప్రతి గ్రామానికి మహిళ భవనం, యూత్ భవనం, శ్మాశన వాటిక, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలు, పంక్షన్ హాల్, అంగన్‌వాడీ భవనాలు, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేశారు. అలాగే సీసీ రోడ్లు, మురుగు కాల్వలు మంజూరు చేశారు.ఆ వెంటనే నిధులు కూడా మంజూరు చేశారు. ప్రతి గ్రామానికి మోడల్ మహిళ భవనాలను మంజూరు చేశారు. ఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులు కేటాయించారు. అలాగే యూత్ భవనాల నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధుల చొప్పున విడుదల చేశారు. 2016 నుంచి గ్రామాల్లో భవనాల పనులు ప్రారంభించారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో పూర్తి దశలో ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా అద్దె భవనాల్లో నానా అవస్థలు పడిన ఏఎన్ఎంల తిప్పలు అలాగే ఉన్నాయి. నూతనంగా మహిళ భవనాలు నిర్మించడంతో మహిళ సంఘాల సభ్యులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభానికి నోచుకోని భవనాలు..

పీర్లపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, మహిళ భవనాలు పూర్తయి నెలలు గడుస్తున్న ప్రారంభించలేదు.

బస్వాపూర్, శివారువెంకటాపూర్, గ్రామాల్లో మహిళ భవనాలు.

రాయవరంలో ఆరోగ్య ఉప కేంద్రం పనులు పూర్తయి ఆరు నెలలు అవుతున్న ప్రారంభించలేదు.

వట్టిపల్లిలో ఆరోగ్య ఉప కేంద్ర భవనం, మహిళ భవనం.

తిగుల్‌లో యూత్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేశారు. ప్రారంభించకపోవడంతో వలస కూలీలకు అడ్డగా మారింది.

తిమ్మాపూర్‌లో గోపాలమిత్ర భవనం అలాగే ఉంది.

ధర్మారంలో మహిళ భవనం నిర్మించి నెలలు దాటుతున్నా నేటికి ప్రారంభానికి నోచుకోలేదు.

త్వరలోనే ప్రారంభిస్తాం

మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన భవనాలు ప్రారంభించలేదన్న మాట వాస్తవమే. చాలా గ్రామాల్లో మహిళ భవనాలు, యూత్ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉపకేంద్రాలు ప్రారంభానికి ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారు. వెంట నే ప్రారంభించేలా చర్యలు తీసుకుం టాం.

– ఎంపీడీఓ పట్టాభిరామారావు

న్యూస్ బాక్స్

గజ్వేల్‌కు చేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర



గజ్వేల్‌రూరల్ : బాసర నుంచి బయలుదేరి శబరిమలకు చేపట్టిన పాదయాత్ర బుధవారం గజ్వేల్‌కు చేరుకుంది. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ముస్తాబాద్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఈనెల 21న బయలుదేరిన యాత్ర 70రోజుల పాటు కొనసాగి శబరిమలకు చేరుకోనుంది. గజ్వేల్‌కు చేరుకున్న సందర్భంగా అయ్యప్ప మాలధారణ స్వాములు ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ దేవాలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొగ్గుల సురేష్, ఎర్రం శ్రీనివాస్, ఉప్పల మెట్టయ్య, వెంకటేశం గుప్త, నర్సింలుగౌడ్ ఉన్నారు.

తెలుగుభాష తియ్యనైనది

గజ్వేల్‌రూరల్ : మాతృభాష తెలుగును మరచిపోకుండా విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి పేర్కొన్నారు. తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషపై విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల తెలుగుశాఖ అధ్యక్షురాలు ఉమారాణి, అధ్యాపకులు దేవదాసు, చంద్రకాంత్‌లతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీటీఎస్ కుకునూరుపల్లి కమిటీ ఎన్నిక

కొండపాక(గజ్వేల్):కుకునూర్‌పల్లి టీపీటీఎస్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షులు సీహెచ్ . విజయేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పి. రవి, డి. నర్సింలు, ఎం. కళాకిరణ్, ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల సత్యకృష్ణ, కార్యదర్శులు రాజేశ్వర్‌రావు, లక్మారెడ్డి, నాగరాజు, జిల్లా కౌన్సిలర్లుగా సుభాష్ చందర్, టి. శ్రీనివాస్, పి. మల్లయ్యలు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.కార్యక్రమంలోహెచ్ఎం ,ఉపాధ్యాయులు ఉన్నారు.

లోకల్ వాయిస్

అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు..



జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలు నిరంతరం అందిస్తున్నారు. చుట్టూముట్టూ గ్రామాల రోగులు సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె వ్యాధులు, ప్రమాదానికి సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు, ఆపరేషన్లు చేస్తున్నారు.ఆరోగ్యశ్రీలో సేవలు పొందాలంటే రోగులు తమ రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్‌కార్డులు తీసుకునిరావాలి.

–ఆరోగ్యమిత్ర ఆంజనేయులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

రైతుల అభివృద్ధి కోసమే సమన్వయ కమిటీలు



ఆలయంలో పూజలు చేస్తున్న భూంరెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్):రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసమే రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి అన్నారు. బుధవారం మర్కూక్ మండలంలోని వరదరాజ్‌పూర్‌లో రైతు కమిటీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులను వ్యవసాయరంగంలో పరిపుష్టి సాధించాలన్న లక్ష్యంతోనే రైతు కమిటీలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. గ్రామస్థాయి కమిటీలో 15 మంది ఉండాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు, మహిళలు కమిటీలో సభ్యులుగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. రైతు సమన్వయ కమిటీలతో గ్రామాల్లో భూ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వం అందించే పెట్టుబడి రుణం ఎకరానికి రూ. 4 వేలు రైతు కమిటీ ద్వారానే పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. అంతకు ముందు వరదరాజస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు భూంరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ నరేష్, కరుణాకర్, భాగ్య, ఎంపీటీసీ భాస్కర్, భాగ్యమ్మ, నాయకులు ప్రవీన్, ఆంజనేయులుగౌడ్, శ్రీశైలం, బాల్‌రాజు, రైతులు పాల్గొన్నారు.



మన గజ్వేల్
సాక్షి సిద్దిపేట
గురువారం । ఆగస్టు । 31 । 2017

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

చిట్టిచేతుల్లో గణేశ్

జగదేవ్‌పూర్(గజ్వేల్):మట్టి వినాయకుడి ప్రతిమను చిన్నారులు బడిలో తయారు చేసి పూజలు చేశారు. అనంతరం చేతుల్లో పట్టుకుని ఇంటిదారి పట్టారు. బాగా చదువు రావాలని చిన్నారులు కోరికలు కోరుకున్నారు. అంతేగాకుండా చిన్నారుల చేతుల్లోని వినాయకుడికి పలువురు పూజలు చేశారు. మట్టి వినాయకుడిపై అవగాహన కల్పించారు. ఈ దృశ్యం బుధవారం మర్కూక్ మండలంలోని నర్సన్నపేట గ్రామంలో కనిపించింది.



Zone Guide

నేడు గజ్వేల్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

గజ్వేల్ : గజ్వేల్‌లోని కోలా అభిరామ్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించనున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్‌యూనియన్ అధ్యక్షుడు, టీఎన్‌జీవోల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్‌రెడ్డి పదవీ విరమణ సభకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి హరీశ్‌రావు, మండలి చైర్మన్ స్వామిగౌడ్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు టీఎన్‌జీవోల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి రాజేశం, గజ్వేల్ తాలుకా అధ్యక్షులు లింగంలు తెలిపారు. మధ్యాహ్నం 12:30గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

గణపతి బప్పా మోరియా



ధాతర్‌పల్లిలో రజక సంఘం సభ్యులు



గజ్వేల్: ఉట్టికొడుతున్న విద్యార్థినులు



భక్తులకు అన్నదానం చేస్తున్న పట్టణ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



గజ్వేల్: జీఎంఆర్, విజేత కళాశాలల విద్యార్థులు

న్యూస్ బాక్స్

సబ్సిడీ గొర్రెలు అమ్మితే చట్టరీత్యా చర్యలు

కొండపాక (గజ్వేల్):గొల్ల కుర్మల సంక్షేమం కోసం ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలను అమ్ముకుంటే చట్ట రిత్య చర్యలు తీసుకుంటామని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అంజయ్య హెచ్చరించారు. దుద్దెడ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద మండలంలోని గొల్ల కుర్మలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా గొల్ల కుర్మలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం మండల అధ్యక్షులు మంచాల కనుకరాంలు, మండల పశు వైద్యాధికారి ప్రగతి, నాయకులు రాముల యాదగిరి, తోటకూరి మల్లేశం, ఎగుర్ల వెంకటేశం, నూనె కుమార్, కోడెల మల్లేశం, పెరుగు స్వాయి, ఐలయ్య, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృవియోగం

జగదేవ్‌పూర్(గజ్వేల్):టీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కేశినేని నర్సింహారెడ్డికి మాతృవియోగం చెందారు. మండలంలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి తల్లి అనసూయ(75) సోమవారం రాత్రి మృతి చెందగా బుధవారం అంత్యక్రియలు చేశారు. ఆమె భర్త మల్లారెడ్డి 25 ఏళ్ల పాటు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. బుధవారం నర్సింహారెడ్డిని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, రహదారుల సంస్థ చైర్మన్ నర్సారెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ రాంచంద్రం, సింగం సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

కొండపాక(గజ్వేల్):ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇంటింటికీ పండ్ల మొక్కలు పంపిణీ చేస్తుందని కొండపాక సర్పంచ్ ఏర్పుల భూలక్ష్మి పేర్కొన్నారు. . మండల కేంద్రమైన కొండపాకలో మహిళలకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు . కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరె భాస్కర్, ఎంపీటీసీలు ఆరుట్ల లక్ష్మి, కోరమైన బాలమణి , గ్రామ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

వర్గల్‌లో ఉపాధిహామీ ప్రజాదర్బార్

వర్గల్(గజ్వేల్):ఉపాధిహామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడిన మీనాజీపేట ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణను సస్పెండ్ చేస్తున్నట్లు ఉపాధి హామీ పథ కం అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వామిగౌడ్ ప్రకటించారు. గత సంవత్సరం ఉపాధిహామీ పథ కం పనులు, నిధుల విని యోగం తీరుపై బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గడ్డమీది కళావతి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ బృందం సమర్పించిన నివేదికను అంశాల వారీగా చర్చించారు. సోషల్ ఆడిట్ బృందం నివేదికలో మీనాజీపేట ఫీల్డ్‌అసిస్టెంట్ కృష్ణ జాబ్‌కార్డుల కోసం డబ్బులు వసూలు చేశాడని, అదేవిధంగా బినామీల పేరిట ఉపాధి నిధులు పక్కదారి పట్టించాడని ఏపీడీ పేర్కొన్నారు. ఈ మేరకు అతన్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా గత ఏడాది ఆగస్టు 2016 నుంచి ఏప్రిల్ 2017 వరకు చేపట్టిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ చేపట్టినట్లు వివరించారు. మొత్తం రూ. 1,55, 82,531 నిధుల వినియోగం జరగగా అందులో రూ. 28,669 నిధులు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించి రికవరీకి ఆదేశించారు. అదే విధంగా అవకతవకలకు పాల్పడిన పలువురు సిబ్బందికి రూ. 32,700 జరిమానా విధించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోచయ్య, ఐకేపీ ఏపీడీ ప్రభాకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.



వర్గల్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న అధికారులు

సాముహిక సెలవులకు పీఆర్టీయూ మద్దతు

జగదేవ్‌పూర్(గజ్వేల్):సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న ఉపాధ్యాయులు, ఉద్యోగులు సాముహిక సెలవులు పెట్టాలని కోరుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పిలుపుకు పీఆర్టీయూ పూర్తి మద్దతు ఉంటుందని మండల పీఆర్టీయూ అధ్యక్షులు శశిధర్‌శర్మ అన్నారు. బుధవారం ఆయన జగదేవ్‌పూర్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత విధానం ప్రకారం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబన్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిద్దామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆ రోజు సాముహిక సెలవులు ప్రకటించి నిరసన వ్యక్తం చేయాలని కోరారు.

ఇంటర్వ్యూ



నరేందర్
అంశం:మూగజీవాల వ్యాధులు
ఇన్‌చార్జి వైద్యాధికారి



సాక్షి: పశువులలో ఎలాంటి వ్యాధులు సోకుతాయి ?

అధికారి: పశువులలో ముఖ్యంగా గాలికుంటు, గుర్క వ్యాధులు సోకే అవకాశముంది. ఈ వ్యాధులు వైరస్, బాక్టీరియా వల్ల పశువులకు సోకుతాయి. గాలికుంటు వ్యాధి సోకిన పశువుకు అధిక జ్వరం, నోట్లో నుంచి నురగలు కారడం, నోటికి, కాళ్లకు పుండ్లు వంటి లక్షణాలు ఉంటాయి. అదే విధంగా గుర్క వ్యాధికి మెడ వద్ద వాపు, మేత తీసుకోకపోవడం, జ్వరంతో పాటు శ్వాస పీల్చుకోవడం కష్టమై పశువు మృతి చెందే అవకాశాలు ఉంటాయి.

సాక్షి: ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ?

అధికారి: పశువులకు ముందు జాగ్రత్తగా గాలికుంటు, గుర్క వ్యాధి నివారణ టీకాలు వేయించాలి. గాలికుంటు వ్యాధి నివారణకు ప్రతి ఆరు నెలలకోసారి టీకాలు వేయడం జరుగుతుంది. గుర్క వ్యాధి నివారణకు ప్రతి సంవత్సరానికి ఒకసారి పశువులకు వ్యాక్సిన్ ఇప్పించాలి.

సాక్షి: మండలంలో ఎన్ని పశువులు ఉన్నాయి ?


అధికారి: మండలంలో మొత్తం 12వేల పశువులు ఉండగా... వాటిలో గేదెలు 7వేలు, ఆవులు, ఎడ్లు 5వేల వరకు ఉంటాయి. పాడి రైతులు పశువులలో వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలి.

సాక్షి: పశువులకు ఎక్కడ చికిత్స చేయించాలి ?

అధికారి: పశువులకు గాలికుంటు, గుర్క వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రైతులు ఆలస్యం చేయకుండ సమీపంలోని పశువైద్యాధికారిణి సంప్రదించాలి. సెప్టెంబర్ నెలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుంది. పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించుకునేలా అవగాహన కల్పించాలి. టీకాలు వేయడంతో పాటు వ్యాధులు సోకిన పశువులకు మందులు సైతం అందించడం జరుగుతుంది. –గజ్వేల్‌రూరల్

వైద్యశిబిరాలకు భారీ స్పందన

వర్గల్(గజ్వేల్): జాతీయ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో బుధవారం వర్గల్ మండలం అంబర్‌పేటలో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. క్యాంపు ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి నేతృత్వంలో వైద్యులు రాణి శర్మ, నాగమణి, సయీుద్‌లు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. రెండు గ్రామాల్లో నిర్వహించిన ఈ శిబిరాలకు రోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బ్లడ్ ప్రెషర్, షుగర్, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు ఈ శిబిరం ద్వారా చికిత్సలు పొందారు. శిబిరంలో రోగులకు ఇబ్బంది కలగకుండా పారా మెడికల్ సిబ్బంది పీ శివసాయి ప్రసాద్, మోహన్, సునీత, శ్యామల సహాయ సహకారాలు అందించారు.



హలో సాక్షి..

హుస్నాబాద్ : 94909 77500

హుస్నాబాద్ రూరల్ : 94409 45276

కోహెడ : 94415 70891

కోహెడ రూరల్: 99496 57888

అక్కన్నపేట : 96664 97071

మద్దూరు: 78937 87844

పన్నుల వసూలు సరే..పనులేవి?



మద్దూరు 4వ వార్డ్‌లో మంచి నీటి పైప్‌లైన్ లీక్ అయి రెండు నెలలు దాటినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. పన్నులు వసూలు చేసిన తీరుగా అధికారులు పనులు కూడా చేయాలె.

–రాచకొండ శ్రీనివాస్

–మద్దూరు(హుస్నాబాద్)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

'సింగరాయ'కు మహర్దశ



సింగరాయ ప్రాజెక్టు



చెట్లతో నిండిన సింగరాయ కాల్వ

కోహెడ(హుస్నాబాద్):

మండలంలోని కూరెల్లలోని సింగరాయ ప్రాజెక్టుకు మహర్దశ పట్టునుంది. ప్రాజెక్టు ఆధునీకరణకు మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చొరవతో ప్రభుత్వం రూ.5.92 కోట్లు మంజూరు చేసింది. పనులు చేపట్టడానికి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తుడంటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ఆధునీకరణకు రూ.5.92 కోట్లు మంజూరు
- 2250 ఎకరాలకు అందనున్న సాగునీరు
- త్వరలోనే టెండర్ల ప్రక్రియ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు
- పనులు త్వరగా పూర్తిచేయాలని వినతి

ప్రాజెక్టు వివరాలు..

దాదాపు 15 హెక్టార్లలో విస్తీర్ణం కలిగిన ఈ ప్రాజెక్టు కింద దాదాపు 2250 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టును 1998లో శంకుస్థాపన చేశారు. 0.75 టీఎంసీ సమర్థ్యం కలిగిఉంది.

ఏడు గ్రామాల రైతులకు లబ్ధి..

కోహెడ, గుండారెడ్డిపల్లి, కూరెల్ల, తంగళ్లపల్లి, వింజపల్లి, తీగలకుంటపల్లి, రామచంద్రపూర్ తదితర గ్రామాల్లోని వేలాది బీడు భూములు ప్రాజెక్టు ఆధునీకరణతో సాగులోకి రానున్నాయి. గోదావరి నీరు మల్లన్న సాగర్ ప్రాజెక్టు తరలింపు లింగ్ కెనాల్ ద్వార సింగరాయ ప్రాజెక్టును నింపనున్నారు. గుండారెడ్డిపల్లిలోని రూ.3 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాంను సైతం నీటితో నింపనున్నారు. ప్రాజెక్టు ఆధునీకరణ పూర్తయితే ఈ గ్రామాల్లోని భూములకు రెండు పంటలకు సాగునీరందనుంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులను త్వరగా పూర్తి చేసి తమకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సంతోషంగా ఉంది..



20 ఏళ్ల కళ నిజమైతాంది. పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలి. ఆధునీకరణ పూర్తయితే రెండు పంటలకు సాగునీరు అందుతది. స్వరాష్ట్రంలో సింగరాయ ప్రాజెక్టుకు, ఆయకట్టు రైతులకు చక్కని రోజులు రానున్నాయి. –పెర్యాల నర్సింగరావు, రైతు కోహెడ

యాసంగికి నీరందించాలి..



యాసంగికి నీరందేలా ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి. ఇప్పటికైనా ప్రాజెక్టుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది.

– గాజుల వెంకటేశ్వర్లు, రైతు కూరెల్ల

న్యూస్ బాక్స్

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

హుస్నాబాద్: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో వచ్చేనెల 6 నుంచి నిర్వహించే క్రీడా పోటీలకు హుస్నాబాద్ సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వాలీబాల్ పోటీలకు శ్రావణ్‌కుమార్, శశిధర్, సాయితేజ, మహేష్, అఖిల్, ఖోఖో పోటీలకు అక్షయ్‌రెడ్డి, సింధు, తరుణ్, చందు, రాకేష్, కబడ్డీ పోటీలకు జ్యోతిర్మయి, మను, రాకేష్, అజయ్, శివ, మహేష్, సూర్యకుమార్, భానుతేజ, అథ్లెటిక్స్, షాట్‌పుట్ పోటీలకు అజయ్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, పీఈటీలు కంటే రాజు, రాజారెడ్డి, రమేష్ అభినందించారు.

ఇంకుడు గుంతల బిల్లులు ఇంకెప్పుడు?

కోహెడరూరల్(హుస్నాబాద్): ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆవుల మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చెంచెల్‌చెర్వుపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ..అధికారుల మాటలు నమ్మి ప్రజలు ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకుంటే సంవత్సరాలు గడిచినా బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి త్వరగా బిల్లులు చెల్లించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గీత కార్మికుడికి పరామర్శ

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్లపల్లికి చెందిన గీత కార్మికుడు పిల్లి కిష్టయ్య గౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి కింద పడి గాయాలపాలయ్యాడు. బుధవారం గౌడ సంఘం మండలాధ్యక్షుడు కోయ్యడ పర్శరాములు ఆయనను పరామర్శించారు. కూల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పొన్నం ఎల్లయ్య, పిల్లి సంపత్‌కుమార్, నాయకులు జాగిరి మల్లయ్య, చికటి సాయిలు, పంతంగి సత్తయ్య, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్‌జీ



ర్యాలీ నిర్వహిస్తున్న సిద్ధార్థ పాఠశాల విద్యార్థులతో సీఐ

హుస్నాబాద్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలు కొల్పోతున్నారని సీఐ శ్రీనివాస్‌జీ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో స్థానిక సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు బెలూన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాలు జరిగి అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించిన అనేక మందిలో మార్పు రావడం లేదన్నారు. వేలాది రూపాయాలు ఖర్చు చేసి బైక్ కొంటున్న వాహనదారులు అతి తక్కువ ఖర్చు పెట్టి హెల్మెట్ కొనుగోలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మోతిరాం, పాఠశాల కరస్పాండెంట్ రాధాసురేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, భాస్కర్‌రావు, యాదగిరి,లక్ష్మణ్, దేవేందర్‌నాయక్, రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నిమజ్జనానికి డీజేను అనుమతించొద్దు




కోహెడ(హుస్నాబాద్): పల్లెల్లో పలు ఊరేగింపుల్లో డీజే వాడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వినాయక నిమజ్జనాలకు పోలీసులు డీజేకి అనుమతి ఇవ్వొద్దు. డీజే సౌండ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఒక వేళ ఇవ్వాల్సి వచ్చినా, రాత్రి 9 గంటల లోపే అనుమతించాలి.

–బండ సుమన్, కోహెడ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని ఆయా గ్రామాలకు పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీపీ మంద మాధవి యాదగిరి, కొమురవెల్లి ఆలయ కమిటి చైర్మన్ బద్దిపడగ కృష్ణారెడ్డి బుధవారం అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, సర్పంచ్‌లు బర్మ రాజమల్లయ్య, కుర్మ సంఘం మండలాధ్యక్షుడు మేక సంతోష్ పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని కూరెల్లలో మంగళవారం దేశ్‌పాండే పౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంటసాగుపై పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తికి వచ్చే తెగుళ్లపై అవగాహన కల్పించారు. చేనులో అక్కడక్కడ అముదం, బంతి, మొక్కజొన్న, తెల్లజొన్న, పొద్దుదిరుగుడు విత్తనాలు నాటడం ద్వారా పంటకు పురుగు పట్టకుండా రక్షణ వలయాలుగా పనిచేస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ సంగ శ్రీధర్, శ్రీధరాచారి, వలుస సుభాష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రులు మెరుగుపడాలి

కోహెడ(హుస్నాబాద్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలను మెరుగుపరిచి నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కోశాధికారి జేరిపోతుల కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..అక్టోబర్ 10న ప్రభుత్వ ఆసుపత్రుల సందర్శన, ప్రైవేటు ఆసుపత్రుల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్‌లతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు పోరునంది అనిల్, అందె స్వామి, చిట్యాల ప్రశాంత్, శేఖర్, అజెమ్స్, కుమార్ పాల్గొన్నారు.



గణపతికి.. ఘన నైవేద్యం..

గణేశ్ నవరాత్రుల్లో భాగంగా స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన గణపతికి గురువారం 108 రకాల స్వీట్లను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. -హుస్నాబాద్

రైతుల కోసం మహీంద్ర ఏసీ ట్రాక్టర్

హుస్నాబాద్: రైతుల కోసం ఏసీ ట్రాక్టర్‌ను లాంచ్ చేసినట్లు మహీంద్ర కంపెనీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో ట్రాక్టర్ల పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర ప్రతినిధులు మాట్లాడుతూ..ట్రాక్టర్‌ను మన దేశ ఇంజనీర్లచే తయారు చేశారని చెప్పారు. ఇక్కడ తయారు చేసిన ట్రాక్టర్లు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయన్నారు. తమ కంపెనీ తయారు చేసిన ట్రాక్టర్లు ఇతర కంపెనీ ట్రాక్టర్ల కంటే అధిక మైలేజీ ఇస్తుందని వివరించారు. గడిచిన మూడు నెలల్లో కరీంనగర్ జిల్లాలో రైతులకు 1000 ట్రాక్టర్లు అందించామన్నారు. అనంతరం యాంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల ఆటల పోటీలు ఉత్సాహంగా సాగాయి. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహేంద్ర ట్రాక్టర్ డిస్ట్రిబ్యూటర్ చంద్రారెడ్డి, కంపెనీ ప్రతినిధిలు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

సీపీఎస్ రద్దుకు శంఖారావం

హుస్నాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘాల నాయకులు బుధవారం వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యే, ఎంపీలకు ఒక దఫా గెలిచినా వారికి పెన్షన్ వర్తిస్తుందని. ఉద్యోగి జీవిత కాలం సేవలందించినా పెన్షన్ అందే పరిస్థితి లేదన్నారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా పాత పెన్షన్‌ను అమలు చేయాలని వారు కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి...

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు మల్కిరెడ్డి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశాడు. సీపీఎస్ రద్దుకు వచ్చే నెల 1న సామూహిక సెలవు పెట్టి నిరసనతో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చాడు. కార్యక్రమంలో సంఘ నాయకులు నాగేశ్వర్‌రావు,రజాక్, అన్నపూర్ణ, రవీందర్, రత్నాకర్, జీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ...

ఉపాధ్యాయ, ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎస్ రద్దుకై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన డివిజన్‌లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, ఓదెలు, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, సదయ్య, హరిప్రసాద్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



హుస్నాబాద్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ జేఏసీ నాయకులు

మద్దూరు(హుస్నాబాద్): సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, పీఆర్టీయూ, టీపీటీఎఫ్, టీయూటీఎఫ్, టీటీయూఎస్ ఆధ్వర్యంలో వీఆర్వోలు, వైద్యశిబ్బంది మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించారు. అనంతరం ఎంఈఓ, ఎంపీడీఓలకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మయ్య, శ్రీధర్, శాడ రవి, శ్రీనివాస్, బాలభాస్కర్, స్వర్ణ కుమార్, వీఆర్వోలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Zone Guide

సెప్టెంబర్ 1న స్మారక స్తూపం ఆవిష్కరణ

హుస్నాబాద్‌రూరల్: రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించిన మండలంలోని పొట్లపల్లి సర్పంచ్ మౌటం రమేశ్ స్మారక స్తూపాన్ని సెప్టెంబర్ 1న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆవిష్కరిస్తారని ఆ పార్టీ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మల్లేశ్ కోరారు.

నేడు లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కోహెడ(హుస్నాబాద్): ఎస్సీ కార్పొరేషన్ ద్వార నిరుద్యోగులకు రుణాలు అందించడానికి లబ్ధిదారుల ఎంపికను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చెట్టి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు ఒరిజినల్ సర్టిపికేట్స్, వాటి జిరాక్స్ కాపీలతో కార్యాలయానికి ఉదయం 10 గంటల కల్లా కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

ఇంటర్వ్యూ

తైదాల రవీందర్
అంశం : మార్కెట్ అభివృద్ధి
మార్కెట్ కమిటీ చైర్మన్, కోహెడ



ప్రశ్న: మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎంత నిధులు మంజూరయ్యాయి?
జవాబు: మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 1.19 కోట్లు మంజూరు చేసింది. గోదాంల నిర్మాణానికి మరో రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి. పనులను ప్రారంభించాం.
ప్రశ్న: మార్కెట్ ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారా..?
జవాబు: కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట ప్రధాన రహదారుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం. చెక్ పోస్టుల ద్వార పత్తి, మొక్కజోన్న తదితర వ్యాపారుల నుంచి సుమారు రూ.9 లక్షలు వసులు చేశాం.
ప్రశ్న: ధాన్యం కోనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తారు?
జవాబు: నవంబర్, డిసెంబర్ నెలలో కొనుగోళ్లు ప్రారంభించుటకు కార్యచరణ సిద్దం చేశాం. మార్కెట్‌లో నిర్మాణ పనులు పూర్తి కాకపోతే ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వార ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.
ప్రశ్న: మండల వ్యాప్తంగా ఎంత మంది వ్యాపారులకు లైసెన్స్‌లు ఇచ్చారు?
జవాబు: మండలంలోని 21 గ్రామ పంచాయితీల్లోని 27 మంది వ్యాపారులకు లైసెన్స్‌లు మంజూరు చేశాం. రైతులకు ఇబ్బంది కలుగకుండా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించాం. సీజన్‌లో రైతుల ఇక్కట్లపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం.
ప్రశ్న: మార్కెట్ కోసం ఎంత స్థలాన్ని కొనుగోలు చేశారా? ప్రభుత్వ భూమి కేటాయించారా..?
జవాబు: వెంకటేశ్వపల్లి గిద్దెబండ వద్ద ఉన్న 5 ఎకరాలు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఇటీవల మరో 5 ఎకరాలు మంజూరు చేశారు.

-కోహెడ(హుస్నాబాద్)